VISALANDHARA Phone 6376

ఉదయం

Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 305 | విజయవాడ 29—1—1967 ఆదివారం | 8 పేజీలు 15 పై.

ఓం సంబంధుగా ప్రఖ్యాతిగాంచినవి!
నారసింహతైలం — ఖరిమేనామునకొక్క బలసంపత్తుకొరకు నలుగురు కర్కశుడ్డిని, పొరుగు పుష్టిని కలిగించును. 1 డబ్బి 4-50
రాజాపుష్పతైలం — అనర్థము గల్గియున్న, నలుబండ్లకును పొరిపోని కాలవతేనవను సాధిగా కల్గించును. 1 డబ్బి 1-75
గంధకరసాయనం — పడ్డనపక్షిదిన తయారు నైనను, పడిన, రసమునకా ఆరోగ్యతంబాలోళ్ల సంబంధుపాడుచు, వల్లలు తతి గట్టకొరాంధిను సర్వమహమలు నగామను. 1 డబ్బి 3-50
అస్వికి పోస్టేజి అదనము - పెద్ద కాటలాగు ఉచితము.
ప్రజంట్లు లేకపోతే ప్రజ్ఞ యివ్వబడును.
పి.కె.పి. అండుకో ఆయుర్వేద సమాజం
పెరిదేపి 11 నెల్లూరుజిల్లా.

అంబికేశ్వరం ఆయుర్వేద ఫార్మసీ (రిజిస్టర్డ్)
సూర్యాపేట :- మూరుపేరు - న.గొ. జిల్లా.
సప్తధాతురసాయనం — రక్తవృద్ధి, బలము, జ్ఞాపకశక్తి, నీరసమునకా, ఇలరసాయనం
కేడ్లోనునకు నోడ్ ప్రాయండి!
పరిణామశూలలకు నిశ్చయౌషధము — పరిణామశూలారి
250 నక్షత్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును
అందుగల ఒకుంటలు మూలురసాలు, నిజమైనవి కలవు

జనవరి 30 న రాష్ట్ర మంతటా హర్తాళ్ జయప్రదం చేయండి

అయిదు రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగులచే ఆంధ్ర ప్రజానీకానికి విజ్ఞప్తి

చాలీచాలని జీతాలతో బాధపడుతున్న తాము జరిపే పోరాటాన్ని బలపర్చాలని అభ్యర్థన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జనవరి 28

ఈ నెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాపిత హర్తాళ్ జరిపి తమ న్యాయమైన కోర్కెలను బలపరచమని అఖిలాంధ్ర ప్రజానీకానికి రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి విజ్ఞప్తి చేస్తున్నది.

రాష్ట్రప్రభుత్వోద్యోగులసంయుక్త కార్యాచరణ సమితి చేసిన విజ్ఞప్తిలో ఈ క్రింది విధంగా ఉన్నది.

గత రెండు సంవత్సరాలుగా ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. నికరాదాయముగల ఉద్యోగుల జీవితము దుర్భరమైనది. రూపాయి విలువ తగ్గినందున తమ వాస్తవ పరిస్థితులు మరి అధ్వానంగా తయారయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను అదుపులో పెట్టలేకపోయినవి. కనుక ధరల తాకిడికి తట్టుకొనుటకు ప్రత్యామ్నాయంగా రక్షణ కల్గుగజేయాలి.

20 మాసాల క్రితం నెలకొల్పబడిన పేకమేషన్ ఈ సంవత్సరం జూన్ దాకా తన నివేదికను సమర్పించే లక్షణాలు కన్పించుటలేదు. ఈ కమిషన్ నివేదికద్వారా ఉద్యోగులకు తక్షణము సహాయము లభించగలదన్న కొద్దిపాటి ఆశకూడా వమ్మైపోయింది. దినదినగండంగా రోజులు గడుపుతున్న ఉద్యోగుల వేతన సహాయము కొరకు వేచియుండుట అసాధ్యమైపోయింది.

ఈ విషమ్కర పరిస్థితులలో తక్షణసహాయము కొరకు రాష్ట్రంలోని 4 లక్షమంది ఉద్యోగులు లాంఛన ప్రాయంగా జనవరి 5 వ తేదీనాడు పని నిలుపుదలచేసి, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపట్ల తమ తీవ్ర నిరస

(మిగతా 2 వ పేజీలో)

హైద్రాబాద్‌లో ఆర్. టి. సి. ఉద్యోగుల ఊరేగింపు

హైదరాబాద్, జనవరి 27

తమ న్యాయమైన కోర్కెల సాధనకై దరిత్రాత్మక సమ్మెను ప్రారంభించిన రాష్ట్రోద్యోగులకు సానుభూతిగా ఈ నాయంత్రం ముషీరాబాద్‌నుండి, ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణాసంస్థ ఉద్యోగులు మేము చెన్న ప్రదర్శనను యోర్పాటు చేశారు. ఊరేగింపు గాంధీభవన్‌కు చేరింది. అక్కడ బహిరంగసభ జరిగింది.

సభలో, సంయుక్త కార్యాచరణ సమితి నాయకులు శ్రీరాములు, డా॥ రాజ్ బహదూర్ గౌడ్, కె. ఆర్, ఆమోస్, వి. భక్తయ్య, జి. సత్యనారాయణరావు, కన్వీనర్ శ్రీ వి. పి. రామారావు ప్రసంగించారు.

తమ కోర్కెల సాధనకై వారం రోజుల పాటు దరిత్రాత్మకమైన పోరాటం కొనసాగించాలని నిర్ణయించి యిప్పటికి నాలుగు రోజులపాటు దిగ్విజయంగా నిర్వహించిన రాష్ట్రోద్యోగులకు వారు తమ అభినందనలు తెలియ చేశారు.

కార్మికవర్గ సంఘీభావం

ఎ. పి. టి. యు. సి ప్రధాన కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, జనవరి 27

వేతనాల పెంపుల సాధనకై గత 5 రోజులుగా దరిత్రాత్మక పోరాటం జరుపుతున్న ఉద్యోగుల, ఉపాధ్యాయులపట్ల యావత్తు కార్మికవర్గం, ప్రత్యేకించి సుసంఘటితమైన ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌కు చెందిన 2 లక్షలమంది కార్మికులు తమ సంపూర్ణమద్దతు ప్రకటిస్తూ ఈనెల 30 వ తేదీన సభలు, ప్రదర్శనలు జరపాలని కోరుతూ ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి నేడొక ప్రకటన చేశారు.

ప్రభుత్వం ప్రతిష్టకోసం పెనుగులాడుతూ ఉద్యోగుల న్యాయసమ్మతమైన కోర్కెలను తీర్చకపోవటం విముఖత ప్రదర్శిస్తున్నందుకు ఆయన నిశితంగా విమర్శించారు.

రాష్ట్రంలోని 4 లక్షలమంది రెట్లబొక్కా ఉద్యోగులు, ప్రభుత్వ పరిశ్రమలలోని కార్మికవర్గం, భారత కార్మికవర్గ పోరాటాల దరిత్రలోనే అపూర్వమైన రీతిలో చారిత్రాత్మకంగా జరుగుతున్న పోరాటం కొనసాగించడాన్ని ఆయన అభినందించారు.

ప్రభుత్వ దమనకాండ ఖండన

సమ్మె చేస్తున్న ఉద్యోగుల పట్ల, ప్రత్యేకించి ప్రభుత్వ ప్రెస్ కార్మికులపై ప్రభుత్వం కొనసాగిస్తున్న దమనకాండను ఆయన నిరసించారు.

చెంచల్‌గూడాలో నిన్న ప్రభుత్వ ప్రెస్ కార్మికులు వేసిన గుడారాన్ని పోలీసులు పీకి వేయడమేగాక కార్మికులపై చేయిచేసుకొనడానికి ప్రయత్నించారు. ఈ దుర్యలను శ్రీ సత్యనారాయణరెడ్డి నిశితంగా ఖండిస్తూ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ కక్షా కోడ ఎత్తుగడలు, దమనకాండ ఉద్యోగుల, కార్మికుల వ్యతిరేక కల్పాన్ని సడలించబోవని స్పష్టీకరించారు.

జనవరి 1 నుండి కేంద్ర డి.ఏ. ఇస్తేనే సమ్మె విరమణ

సంయుక్త కార్యాచరణ సమితికి పశ్చిమ కృష్ణాజిల్లా ఎన్.జి.వో సంఘస్పష్టీకరణ

విజయవాడ, జనవరి 28

జనవరి 1 వ తేదీనుండి కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరువుభత్యం ఇస్తేనే సమ్మెవిరమించాలని లేనిపక్షంలో కోర్కెలు పూర్తిగా నెరవేరే పర్యంతమూ సమ్మె కొనసాగించాలని సంయుక్త కార్యాచరణసమితిని కోరుతూ ఎన్టిపిరకృష్ణాజిల్లా ఎన్. జి. వో సంఘం తీర్మానించింది.

ఈ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదీ నుండైనా కేంద్రంతో సమానంగా కరువు భత్యం ఇవ్వాలన్న సంయుక్త కార్యాచరణ సమితి ప్రతిపాదనను ఆమోదించడానికి ఎన్టిపి కృష్ణాజిల్లా యన్. జి. వో. సంఘ సభ్యులు సుముఖంగా లేరని జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ కొన్నకృష్ణ ప్రకటిస్తున్నారు.

జిల్లాలోని అన్ని కేంద్రాలలోను నేడు నాలు సమ్మె జయప్రదంగా జరిగినట్లు ఆయన తెలియజేశారు.

జనవరి 30 న విజయవాడలో హర్తాళ్

జనవరి 30 వ తేదీన విజయవాడ అంతా పూర్తి హర్తాళ్ జరుగుతుందని, ఈ విషయమై తమ సంఘం పట్టణంలోని అన్ని వాణిజ్య సంస్థలతోనూ, ప్రజాసంఘాలతోనూ సంప్రదించిందని ఆయన తెలిపారు.

ఉయ్యూరులో జనవరి 26 న యూనిటీఫ్రంట్ అభ్యర్థి శ్రీ కడియాల వెంకటేశ్వరరావును బలపర్చుతూ జరిగిన బ్రహ్మాండమైన ప్రదర్శన

అమెరికా రోదసినౌక దగ్ధపటలం

ముగ్గురు అంతరిక్ష యాత్రికుల దుర్మరణం

కేప్ కెనడీ, జనవరి 27

అమెరికా రోదసినౌక "అపోలో-1" నేడు అగ్నికి ఆహుతి కావడంతో, అందులోవున్న ముగ్గురు రోదసీయాత్రికులు దుర్మరణం పాలయ్యారు

రోదసీ యాత్రికులు ప్రమాదంలో మరణించటంఇదే మొదటి సారి.

ఈ ప్రమాదంలో మృతిచెందిన ముగ్గురు రోదసీ యాత్రికుల పేర్లిలివి: వర్జిల్ గ్రిసమ్ (రెండుసార్లు రోదసి యానం చేసిన మొదటి అమెరికన్) ఎడ్వర్డ్ వైట్ (రోదసిలో నడయాడిన తొలి అమెరికన్.) రోజర్ బి. చాఫీ (ఈయన యింతకుముందు రోదసియానం చేయలేదు)

"అపోలో - 1" రోదసి నౌకను అంతరిక్షంలోకి పంపడానికి సన్నాహాలు చేస్తున్న సందర్భంలో ఈ అగ్నిప్రమాదం సంభవించింది. రోదసీ యాత్రికులు ముగ్గురు ప్రయోగ వేదికపైఅమర్చిన రోదసీనౌకలో వున్నారు.

ఈ నౌకను ఫిబ్రవరి 20 నప్రయోగించడానికి నిర్ణయించి, అందుకు అవసరమైన సన్నాహాలను పూర్తి చేస్తుండగానే ప్రమాదం సంభవించింది.

ఈ ప్రమాదానికి హేతువు ఏమిటో యింకా వెల్లడికాలేదు.

నేటి ఈ దుర్ఘటన కారణంగా చంద్రుని వద్దకు మానవుని పంపే అమెరికా పరిశోధనా కార్యక్రమం చాలా ఆలస్యం కాగలదని ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు.

ఈ అపోలో కార్యక్రమం అనలే అనుకున్న దానికన్నా 6 మాసాలు ఆలస్యమైంది.

ఇండోనీషియాలో అనేకమంది సైనిక అధికారుల అరెస్ట్

జకార్తా, జనవరి 28

ఇండోనీషియాలో 1965 లో జరిగిన విఫల తిరుగుబాటుతో సంబంధం వున్నదనే అనుమానంతో అనేకమంది సైనికాధికార్లను అరెస్టుచేసినట్లు వ్యవసాయమంత్రి నిన్నరాత్రి వెల్లడించారు. ఈ మానంలో పట్టుబడిన తిరుగుబాటు నాయకుడు బ్రిగేడియర్ జనరల్ సుపార్తోజోను ప్రశ్నించి కూపీలు లాగిన అనంతరం ఈ అరెస్టులు జరిగాయని ఆయన అన్నారు.

అయితే ఎవరి నెవరిని అరెస్టు చేసింది మాత్రం ఈయన వెల్లడించ లేదు.

సుపార్తోజోపై బహుశా ఈ మానంలో సైనిక విచారణ జరగగలదనీ సుకర్నో ఈ కేసులో సాక్షిగా వుండగలడనీ భావించ బడుతున్నది.

నేడే విద్యుత్ పనివారి నిరవధిక సమ్మె

హైదరాబాద్, జనవరి 28

కీర్తకాలంగా అసంతృప్తిగా మిగిలిపోయివున్న విద్యుత్ కార్మికుల అనేకకోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఆంధ్ర, రాయలసీమ 11 జిల్లాలలోని 10వేల మందికిపైగా విద్యుత్ కార్మికులు ఈనెల 29 వ తేదీ నుండి నిరవధిక సమ్మె ప్రారంభిస్తారని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (గుంటకలు) జనరల్ సెక్రటరీ నేడొక ప్రకటన చేశారు.

ఎలక్ట్రిసిటీబోర్డుకు సాలీనా నాల్గునుండి కోట్లు నష్టం వస్తున్నదని ఎలక్ట్రిసిటీబోర్డు చేసేవాదన కార్మికుల న్యాయసమ్మతమైన కోర్కెలను తీర్చడానికి ఒక సాకు కాదని ఆయన అన్నారు.

ఈ బోర్డుక్రింద ఒకేవేతనాల స్కేళ్ళపై ఉద్యోగాలుచేసే పనివారి కరువుభత్యం విషయంలో ఎలాంటి తేడా వుండరాదన్నారు.

ఈ కోర్కెలను సంబంధపుల ద్వారా శాంతియుతంగా పరిష్కరించడానికి తమ సంఘం అనేక ప్రయత్నాలు చేసిందనీ, అవన్నీ ఫలపెనందున గత్యంతరం లేక నిరవధిక సమ్మెకు పూనుకోవలసి వచ్చిందని ఆయన అన్నారు.

ఆంధ్ర, రాయలసీమ జిల్లాలలోని విద్యుత్ పనివారలందరూ సమైక్యంగా, సర్వశక్తంగా, శాంతియుతమైన పద్ధతులలో ఈ సమ్మెను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

ఒకే వేతనాల స్కేళ్ళగల వారికి ఎట్టి తేడాలు లేకుండా ఒకే విధమైన కరువుభత్యం ఇవ్వాలనీ, వేతనంలో వెంటనే 25 శాతం హెచ్చింపాలనీ, బోనస్, గ్రాట్యుటీలో మున్నగు సౌకర్యాలు కూర్చాలని విద్యుత్ పనివారు డిమాండ్ చేస్తున్నారు.

వారంరోజులసమ్మెకొనసాగించేందుకే ప్రభుత్వోద్యోగుల నిర్ణయం

1967 ఏప్రిల్ నుండి కేంద్రంతో సమానంగా డి. ఏ. ఇవ్వడానికి ప్రభుత్వ విముఖత ఫలితంగా

జులైనుండి మాత్రమే ఇవ్వగలమని ప్రభుత్వ ప్రతినిధి వెల్లడి

హైదరాబాద్, జనవరి 28

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల డి. ఏ లో గల వ్యత్యాసంలో 50 శాతం వెంటనే, అనగా 1967 జనవరినుంచి ఇచ్చి, 1967 ఏప్రిల్ నాటికి కేంద్రంతోపాటు సమానంగా డి ఏ ఇవ్వాలని, అలాగైతే సమ్మెను విరమించగలమని రాష్ట్ర ఉద్యోగుల సంఘ కార్యాచరణ సమితి తెలియజేసింది

కాగా 50 శాతం డి ఏ వెంటనే ఇవ్వటానికి ప్రభుత్వం అంగీకరించినా, పూర్తి డి. ఏ ను. 1967 జులైనుండి మాత్రమే ఇవ్వగలమని తెలియజేసింది ఫలితంగా ప్రభుత్వానికి, ఉద్యోగులకు జరిగిన చర్చలు విఫలమైనాయి సమ్మె మొదట అనుకున్న ప్రకారం వారం రోజులు కొనసాగి తీరుతుందని ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ రాములు గత రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత ప్రకటించారు.

గత ఆర్నెల్లుగా తరచుగా చర్చలు జరిగాయి. కాగా ప్రభుత్వ మొండి పట్టు వలన చర్చలు విఫలమైనాయి.

ఇవి ఇలా ఉండగా రాష్ట్రమంతటా నాలుగోరోజుకూడా సమ్మె నూటికి నూరు పాళ్ళు జయప్రదంగా కొనసాగింది.

నిన్న సమ్మె దారులు వివిధ ప్రదేశాలలో ప్రభుత్వం ఆధ్వర్యాన జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలను బహిష్కరించారు. మరికొన్ని ఉత్సవాన్ని జరుపుకున్నారు.

ప్రభుత్వ ప్రతివాదనలు

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు, రాష్ట్రప్రభుత్వోద్యోగులకు మధ్య కరువుభత్యం విషయంలోవున్న తేడాను వెంటనే 50 శాతం పూడ్చడానికి ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తున్నది, కాగా 1967 జూలై నుంచి మాత్రమే ఈ తేడాను పూర్తిగా పూడ్చగలమని ప్రభుత్వం తెలియజేసింది.

కరువుభత్యం పెంపుదల సమస్య అన్ని రాష్ట్రాలను సంబంధించిన సమస్య గనుక దీనిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చించుకుందని ఆర్థికమంత్రి డా॥ చెన్నారెడ్డి చెప్పారు. వేతనాల సంఘం వచ్చే జూలైనాటికి తన నివేదికను అందచేయగలదని భావిస్తున్నదని చెన్నారెడ్డి చెప్పారు.

ఒకవేళ నివేదిక వెలువడటం ఆలస్యమైనా 1967 జూలై నాటినుండి కేంద్ర ప్రభుత్వోద్యోగులతోపాటు కరువుభత్యం ఇవ్వగలరని ఆయన నిర్ద్వంద్వంగా చెప్పారు.

గ్రామోద్యోగులకుగూడా కరువుభత్యం పెంచుతారు. ఆల్. టి. సి విద్యుత్ బోర్డు ఉద్యోగులు గూడా లబ్ధిపొందగలరు. దీనికి సంబంధించి, బోర్డు రిజర్వేషన్ విద్యుత్‌బోర్డు నిర్ణయాలు చేయవలసివుంది.

తొలి వార్తలు

నిన్న ఐక్యకార్యాచరణ సమితి సభ్యులు

(మిగతా 7వ పేజీలో)

గుంటూరులో కాంగ్రెసు ఎన్నికల సభలో గలభా

కేంద్ర మంత్రులపై ప్రశ్నల వర్షం

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, జనవరి 28

కాంగ్రెసు ఎన్నికల ప్రచార సందర్భంగా నిన్న సాయంత్రం 7 గంటలకు గాంధీ పార్కులో బహిరంగసభను నిర్వహించారు. గుంటూరు పార్లమెంటు, ఏడు అసెంబ్లీ స్థానాలకు పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థులను వేదికపైనుండి పరిచయంచేశారు.

ఈ సభలో కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇలా అన్నారు:

"అహోరాత్రాన్ని కెనడా, అమెరికాల నుంచి తెచ్చుకుంటున్నామని కమ్యూనిస్టులు అనవలసిన అవసరం లేదు. ఇది ప్రమాదాని కంతకూ తెలుసు. మమ్మల్ని అమ్ముకుపోయాడని అనవద్దు. కాని తింటే లేకపోతే ప్రజలు పారిపోతారు.

"ఇప్పుడుకాంగ్రెసు లేకపోతే దేశంసంగతి ఏమవుతుందో ఆలోచించండని ప్రార్థిస్తున్నాను. కాంగ్రెసుకు కాక ఎవరికిస్తారు. మీ ఓటు కమ్యూనిస్టులకో వస్తుందని ఆశ లేనప్పుడే దెబ్బలాడు కుంటున్నారే కైలు ఎట్టని, తట్టని, పెట్టని. కమ్యూనిస్టులు ఒకవేళ గెలిచినా ఏ జిల్లాని మరొకరు రిజ్వా ఏజంట్లని ఆయన నిలదీశారు.

"కాంగ్రెసు ఓడిపోయుకోగే కృష్ణలో పడేసిస్తే, కాంగ్రెసు పనిచేస్తే దేశం పుక్కిటి చించిన విస్తరి అవుతుంది. అట్టి పద్దల నిర్ణయంలో కొన్ని పొరపాటు జరిగి వుండవచ్చు. అంటూ శ్రీ సంజీవరెడ్డి తమ ఉపన్యాసం ముగించారు.

ప్రజలు కోపంతో స్టీల్‌ప్లాంట్ విషయం చెప్పాలి అని కేకలు వేశారు.

"స్టీల్ ప్లాంట్ సమస్య, యుద్ధం రోజుల్లో వాయిదా పడింది, ఇంతలో ఫారిన్ ఎక్స్ఛేంజి గొడవ వచ్చి పడింది. ఇంకా ఆ సమస్య కాబినెట్ ముందుకు రాలా. వచ్చినప్పుడు తప్పక బలపరుస్తాం. ఎప్పుడు వస్తుందో చెప్పలేను గాని స్టీల్ ప్లాంట్ తప్పక వచ్చితీరుతుంది. దానికి నేను ప్రాణాలు 32 పోగొట్టుకొనవలసిన అవసరం లేదు. దానికిపుడవాలాలు చొరటు ఉద్యమాలు అవసరం లేదు" అంటూ శ్రీ సంజీవరెడ్డి సమాధానమిచ్చారు.

ప్రజలోనుంచి ప్రశ్నలవర్షం కురిసింది.

అనంతరం కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్యగారు లేచి ఉపన్యసించారు. తరిగి ప్రజలు కేంద్రప్రభుత్వం ఆర్థికనాయం చేయకుండా చేసింది మేమేనటా అని శ్రీ సంజీవరెడ్డిని ప్రశ్నించారు.

మరోవైపునుంచి ఎస్. జి. వోల విషయం

(మిగతా 2 వ పేజీలో)

హైద్రాబాద్‌లో ఫిబ్రవరి 2 న శ్రీ డాంగే సభ

హైదరాబాద్, జనవరి 28

భారత కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే ఫిబ్రవరి 2 వ తేదీ సాయంత్రం 6 గంటలకు హైద్రాబాద్ చిక్కడపల్లిలో బహిరంగసభలో ప్రసంగిస్తారు.

4 రోజులపాటు ఆంధ్రలో పర్యటించే నిమిత్తమై శ్రీ డాంగే ఫిబ్రవరి 2 వ తేదీన హైద్రాబాద్‌కు వస్తారు.

ఆడజన్మము కంటికిండా నిదుర రెండేసార్లు!
అన్నమెరుగని బాలప్రాయాన తొలిసారి-
అన్నముగిసిన అవసానకాలాన కడసారి-
శ్రీకాంత్ పాడక్షన్స్
పిన్ని
ప్రతి స్త్రీ చూసి తీరవలసిన కమనీయ చిత్రం!
నిర్మాత: టి.ఏ.సుబ్బారావు ● దర్శకత్వం: టి.ప్రకాశరావు



మన రాజకీయాలు

భారత ప్రభుత్వంపై అమెరికా కబంధ హస్తం

అమెరికా విధించిన షరతులు భారత దేశానికి అవమానకరమైనవి కావని ప్రధాని ఇందిరాగాంధి సమర్థించటంతో, ఈ సమస్య దేశమంతటా చర్చనీయాంశంగా తయారైంది. అసలు అమెరికా విధించిన షరతు లేవి? ప్రధాని వెల్లడించినదేమి? ఇంకా ఉన్నాయా? ఉత్తర వియత్నాంతో సమరికంతకు ముందే వర్తకం ఆగిపోయిందని ప్రధాని చెప్పటం వాస్తవానికి అనుగుణమేనా?

తీగ కదిలితే డొంకంతా కదులుతుంది. ఒక అబద్ధాన్ని కప్పిపుచ్చుకోటానికి ఇంకొక అబద్ధమాడ వలసివస్తుంది.

1962 నుండీ మనంతట మనమే ఉత్తర వియత్నాంతో వర్తకం మానివేశామని, అ సరుకులు చైనాకు చేరుతాయేమో అనే అనుమానం అందుకు కారణమని ఇందిరాగాంధి అంటున్నారు. ఇదొక అబద్ధం.

ప్రభుత్వ లెక్కల ననుసరించే, 1963-64 లో ఉత్తర వియత్నాంతో మన వర్తకం అ కిందటి సంవత్సరం కంటె పెరిగింది. అ తర్వాతనే అది ఆగిపోయింది. అలా ఆగిపోవటానికి కారణం అ సరుకులు చైనాకు వెళ్ళతాయేమోననే అనుమానంకాదు. అమెరికా కెక్కడ కోపం వస్తుందోననే భయంతో ప్రభుత్వం తనకు తానై ఈ పని చేసింది.

అమెరికా షరతులు విధించిన తర్వాత వాటిని అమోదించటం కాక, అసలు అమెరికాకు ఆహార అభ్యర్థనకు వెళ్ళే ముందు "మేము ఉత్తర వియత్నాంతో వర్తకం మానివేశాము చూడండి" అని ప్రాధేయపడేందుకు చేసినవని ఇది.

క్యూబాతో వర్తకం విషయంలోనూ అదే జరుగుతున్నది. క్యూబాపై అమెరికా దాడి చేయకపూర్వం ఉభయ దేశాలమధ్య 729 లక్షల వ్యాపారం జరుగుతుండేది. అ తర్వాత 1965-66 లో అ మొత్తం 29 లక్షలకు పడిపోయింది.

కావాలనుకుంటే ఇకముందు ఉత్తర వియత్నాంతో వ్యాపారం పునరుద్ధరించుకునే అవకాశం ఉండనేఉన్నది అని ఇందిరాగాంధి చెప్పటం హాస్యాస్పదం. లేస్తే మనిషిని కాదు అన్నట్లుంది. లేవటానికి కాళ్ళుంటే కదా! ఆ కాళ్ళను గత నాలుగేండ్లుగా క్రమక్రమంగా విరగ్గొట్టుకుంటూ ఇప్పుడీ ప్రగల్భాలు దేనికి.

ఇందిరాగాంధి వెల్లడించినవి ఇంకా అనేక షరతులు రొస్టోవ్ విధించారు. వాటన్నింటినీ భారతప్రభుత్వం అమోదించింది.

ఇతర షరతులు

1, ఆహార స్వయం సమృద్ధికై అర్థించే దేశం ఎంత కృషి చేస్తున్నదో జాన్సన్ పరిశీలించి సంతృప్తిచెందిన మీదటనే సహాయం ఇవ్వబడుతుంది.

2. ఈ సహాయంఅంతా ప్రైవేటువర్తకాల ద్వారా ఇవ్వబడుతుంది.

3, విదేశీ ప్రైవేటు పెట్టుబడులకు,సాంకేతిక సహాయానికి అనుకూల పరిస్థితులు కల్పించబడాలి.

4. అమెరికా ఉదారత్వంతో ఈసహాయం అమలు జరుగుతున్నదని స్పష్టంగా తెలియజేసేప్రణాళి అ సరుకులమీద అంచించి పంపకం చేయాలి.

5. ఈ విషయాన్ని ప్రజానీకానికి ఇతర విధాలహూడా విస్తారంగా ప్రచారం చేయాలి.

ఈ షరతులను అంగీకరించటం కూడా ప్రధానికి అవమానకరంగా కనిపించటం లేదంటే, ఇక ఏమనాలి?

ఇవన్నీ ఇందిరాగాంధి తెలియక చేస్తున్నదనటానికి వీలులేదు. కావాలని ఉద్దేశపూర్వకంగా అమెరికాకు భారత ప్రభుత్వం చేస్తున్న తుడిగాన్ని కప్పిపుచ్చు కోటానికి చేస్తున్నయత్నం.

ఇంతేకాదు, రసాయనిక ఎరువుల దిగుమతి ఏవయమైనూ భారత ప్రభుత్వం తన వెనుకటి విధానాన్ని మార్చుకున్నట్లువార్తలు వెలువడు తున్నాయి,

బెదెటల్ అనే అమెరికా సంస్థ లోగడ విధించిన షరతులు మరీ హానికరంగానూ, దేశ ప్రయోజనాలకు నష్టకరంగానూ ఉన్నందున భారత ప్రభుత్వం అందుకు అమోదించలేదు.కాగా ఇప్పుడురొస్టోవ్ తిరిగి అవిషయం ప్రస్తావించారు. రసాయనిక ఎరువుల దిగుమతి విషయంలో తాము లోగడ విధించినషరతులకు అంగీకరించాలని పట్టి చేశారు.

అమెరికా విధించిన షరతులు ఏమనగా, భారతదేశంలో స్థాపించే పరిశ్రమలలో తయారయ్యే రసాయనిక ఎరువుల ధరల నిర్ణయంలోగాని, వాటి పంపకంలోగాని భారత ప్రభుత్వానికి ఎట్టి ప్రమేయయూ ఉండరాదు.

వదోపాటు ఈ పరిశ్రమను ఆతీయం చేస్తామనే మాటే ప్రభుత్వం అనరాదు

లాభాల తరలింపు తదితర విషయాలలో అమెరికన్ ప్రైవేటు పెట్టుబడిదారులకు పూర్తి స్వేచ్ఛ ఉండాలి.

ఈ విషయాన్నంతా పునః పరిశీలించ దానికి ప్రభుత్వం ఇంకను అంగీకరించింది.

ఈ విషయమై చర్చలు జరపటానికి ఏప్రిల్ నెల 2వ తారీఖ ప్రభుత్వోద్యోగి ఒకరు అమెరికా వెళ్ళుతున్నారు. ఈవిషయం తెలియజేస్తూ ఒక భారత ప్రభుత్వోద్యోగి ఒక అమెరికా కంపెనికి ఈ క్రింది ఉత్తరం వ్రాశారు.

ప్రభుత్వ శాఖల్లో అమెరికా ఏజంట్లు

ఈ ఉత్తరం అతి రహస్యం అని మీరా పేర్కొనబడ్డది,

"రసాయనిక ఎరువుల ఉత్పత్తిని విస్తరించేందుకు ఒక ప్రతిపాదనను పంపటానికి కేంద్ర ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించింది, ఈ రహస్య సమాచారాన్ని ప్రత్యేకంగా మీ కోసమై ముందుగా తెలియజేస్తున్నాను"

రొస్టోవ్ ఢిల్లీవచ్చి వెళ్ళిన మర్నాడే, ఈ ఉత్తరాన్ని ఒక భారత ప్రభుత్వోద్యోగి అమెరికా ఎగుమతి కంపెనీకి వ్రాశాడు.

ఈ ఉదంతాలన్నీ ఏమి తెలియజేస్తున్నాయి?

రొస్టోవ్ ఢిల్లీవచ్చినపుడు విధించిన షరతు లన్నిటికీ, భారత ప్రభుత్వం అమోదించింది. ఇందులో రసాయనిక ఎరువుల ఒప్పందం విషయమై పునరాలోచించే ప్రస్తావన కూడా ఉంది.

ఈ షరతులన్నింటినీ ప్రధాని ఇందిరాగాంధి బైటపెట్టలేదు. ఏవోఒకటి రెండు అంశాలను వెల్లడించి, ఇవి మనకు అవమానకరంకావంటూ నమర్థిస్తున్నది.

ఒక వైపున తమపై యిలా అంటుంటే, మరొకవైపున, కేంద్ర ప్రభుత్వ వర్గాలు, అటు అమెరికన్ కంపెనీలకు ముందుగానే కేంద్ర ప్రభుత్వ రహస్య నిర్ణయాలనుసైతం వెల్లడిస్తున్నాయి.

ఈ ఉద్యోగులు భారత ప్రభుత్వోద్యోగులు అనటంకంటే భారత ప్రభుత్వంలో పనిచేస్తున్న అమెరికా ఏజంట్లు అనటం సబబు.

ఇందిరాగాంధికంటె ఒక అడుగు ఎక్కువ చదివినవాడు పాటిల్.

అమెరికా షరతులు అవమానకరమైనవి కావు అని ఆమె అంటే, అన లని పూర్తిగా హేతుబద్ధమూ, న్యాయసమ్మతమూ నని శ్రీ పాటిల్ అంటున్నారు.

"తన శత్రుదేశాలతో, తన మిత్రదేశాలు వ్యాపారం చేయటం సహజంగానే అమెరికాకు ఇష్టం ఉండదుగదా" అని ఆయన వాదన.

అమెరికా శత్రుదేశం, భారత్‌కు శత్రుదేశమనీ, అమెరికా మిత్రదేశం, భారత్‌కు మిత్రదేశమనే సూత్ర ప్రాతిపదికపై పాటిల్ వ్యవహరిస్తున్నారు.

పాటిల్ దృష్టిలో భారతదేశం, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఒకరాష్ట్రంమాత్రమే; అట్టి పాటిల్ విధానాలనే ఇందిరాగాంధి నేడు అనుసరిస్తున్నది.

కాగా ప్రభుత్వం ప్రదర్శిస్తున్న తీరులోనుంచి విధానం దేశంలో తీవ్ర అసంతృప్తికి గురౌతున్నది. శ్రీ కృష్ణమేనన్‌లాంటివారు మాత్రమేకాక, మరి పెక్కుమంది ఈ అవమానకర షరతులకు ఆక్షేపణ తెలియజేస్తున్నారు. ఈ ఒప్పందాన్ని రద్దుచేసుకోవాలని కోరుతున్నారు.

అమెరికా పెత్తనానికి పాశ్చాత్య రాజ్యాల విముఖత

రొస్టోవ్ విధించిన అవమానకరమైన షరతులకు భారత్ అమోదించినా, రొస్టోవ్ పథకానికి, పాశ్చాత్య రాజ్యాలనుండి మరొక రకమైన ప్రతిఘటన వస్తున్నది.

భారత దేశానికి ఇతర దేశాలు అన్నీ సహాయం చేయాలనీ, ఆ సహాయం అంతా అమెరికాద్వారా జరగాలనేది రొస్టోవ్ పథకం.ఇతరదేశాలు ఎంత సహాయం చేస్తే అమెరికా అందుకునరి సమానంగా సహాయం చేస్తుందట. ఈవిధంగా సహాయం పేరుతో, భారత్‌పై తన పెత్తనాన్ని స్థాపించుకోవాలనీ ఇతర పాశ్చాత్యరాజ్యాలన్నీ ఇందుకు తోడ్పడాలని అమెరికా ఉద్దేశం

ఇందుకు ఇతర పాశ్చాత్యరాజ్యాలు సహజంగానే అంగీకరించటంలేదు. భారత్‌కు విదేశీ సహాయం అవసరమైతే అది మేమే సరాసరి చేయగలమని, హామీ అమెరికా పెత్తనం ఎందుకని వారి అభ్యంతరం.

ఈ అభ్యంతరాల ఫలితంగా రొస్టోవ్ తన యూరప్ యాత్రను అర్ధాంతరంగా ముగించుకొని తిరిగి వాషింగ్‌టన్ చేరుకున్నాడు.

ప్రపంచ రాజ్యాలలో భారతదేశంఅంటే ఎంత చులకన భావంఏర్పడిఉన్నదో గ్రహిస్తే ఎంతో విస్మయం కలుగకుండదు.

ప్రపంచ రాజ్యాలన్నీ పర్యటించి భారత దేశం తరపున తిండి గింజలను అభ్యర్థించవలసిందిగా, భారత ప్రభుత్వం అమెరికాను కోరలేదు. బదా ఈ భారం అమెరికా తనకు తానై వహించింది.

భారతదేశం మైరత్తైనట్లు తాను భారత దేశానికి గార్డియన్ బనట్లు వ్యవహరిస్తున్నది. ఇలా ఎందుకు చేస్తున్నదని అమెరికాను భారత ప్రభుత్వం మాటమాత్రంగానూ అడిగే స్థితిలో లేదు. పై పిట్టు మనదౌర్బల్య కొంత తగ్గినట్లు భారత ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఎంత పతనం?

స్వతంత్రంగా మన సమస్యలను మనం పరిష్కరించుకోలేక, పరాయి దేశస్థుల చేతికి చేజేతులా పెత్తనం ఇస్తున్నాం.

పరాధీన ప్రభుత్వం నడక

ఒక స్వతంత్ర ప్రభుత్వం వ్యవహరించవలసిన తీరు ఇదికాదు. అమెరికా చెప్పుచేతులలో ఉండే దానిన ప్రభుత్వం మాత్రమే ఇలా ప్రవర్తిస్తుంది.

విదేశ వ్యవహారాలలో రష్యాలాంగుపాటు విధానానికి అనుగుణంగానే, దేశీయ వ్యవహారాలలో, గుత్తవర్గాలను పెత్తందారీ వర్గాలను సంతృప్తి పరచే విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తున్నది.

రాజులు, మహారాజులు, తదితరులు ఇచ్చి వరకేనాడూ లేనంతగా నేడు ఎన్నికలరంగంలోకి ప్రవేశిస్తున్నారు. వీరిలో సార్వభౌమత్వం మందికి టికెట్లు ఇవ్వటానికి కాంగ్రెసు నాయకులు ప్రయత్నించారు. చాలామందికి ఇచ్చారు కూడా. బదా కాంగ్రెసు అభ్యర్థిత్వం ఈనాడు అప్రతిష్టకు, అవినీతికి పర్యాయపదంగా తయారైనందున పెక్కుమంది రాజులు ఇంగ్లిషెంటెంటు అభ్యర్థులుగానో, స్వతంత్ర పార్టీ, జనసంఘ అభ్యర్థులుగానో పోటీ చేస్తున్నారు.

కాంగ్రెసు అభ్యర్థులుగా ఎన్నిక చేయబడిన వారిలో అధిక సంఖ్యాకులు, ధనిక వర్గాలకు పాతివిధేయం వహిస్తున్నారు, బొంగ వ్యాపారస్తులు, కంట్రాక్టర్లు, గుత్తవర్గ ప్రతినిధులు కాంగ్రెసు అభ్యర్థులుగా ఉన్నారు.

ఈ వాస్తవాన్ని మరుగుపరుస్తూ కాంగ్రెసుపార్టీ మితవాద, మతవాద శక్తులతో పోరాడే పార్టీలనట్లు ప్రజలను మోసం చేయడానికి ఇందిరాగాంధి కామరాజ్ లాంటి వారు ప్రయత్నిస్తున్నారు.

అభివృద్ధి, నిరోధక శక్తులు కాంగ్రెసు పేరుతో కొందరు, ఇతరమితవాద, మతవాద పార్టీల పేరుతో కొందరు పోటీచేస్తున్నారు. పార్టీపేర్లు వేరైనా వీరి వర్గస్వభావం అంతా ఒకటే.

పూర్తిగా అమెరికాకు దాసోహం చేసే ప్రభుత్వాన్ని కేంద్రంలో ప్రతిష్ఠంచాలనేది వీరి లక్ష్యం.

ప్రజాతంత్రశక్తుల ముందంజ

కాగా ఈ పథకాలన్నిటి భగ్నం చేయగల వామపక్ష ప్రజాతంత్రశక్తులు కూడా దేశంలో బలీయంగా రూపొందుతున్నాయి.

50 రోజులుగా సమ్మె చేస్తున్న ఉత్తర ప్రదేశ్‌ప్రభుత్వోద్యోగులు తమ సమ్మెస్ఫూర్తోత్సవ సందర్భంలో ఒక ఐక్యసంఘటనను ఏర్పరచి కాంగ్రెసు ఓటమితైక్యకృషి చేయాలనే దీక్ష వహించారు.

ఆంధ్రప్రదేశ్ యస్. జి. వోలు జయప్రదంగా తమ వారంరోజుల సమ్మెను కొనసాగిస్తున్నారు. మైసూరు వంటి కొన్ని రాష్ట్రాలవారు విజయం సాధించారు. బీహార్ రాజస్థాన్ మరికొన్ని రాష్ట్రాలలో యస్. జి. ఓలు మూసుకుపోయి సెలవు ఉద్యమాల ద్వారాను బైఠాయింపు సమ్మెల ద్వారాను తమ హక్కులకై పోరాడుతున్నారు.

ఈ పోరాటాల ద్వారా, మధ్య తరగతి ఉద్యోగుల స్వానుభవంద్వారా, పాలకవర్గ పార్టీ వర్గస్వభావాన్ని గుర్తిస్తున్నారు.

వామపక్షాల ఐక్య సంఘటన కేరళలో జయప్రదంగా ముందుకు సాగుతున్నది. ఎన్నికలలో ఈ సంఘటన విజయం పొందటమేకాక, ఎన్నికల అనంతరం జయప్రదంగా ప్రభుత్వాన్నిఏర్పరచి, నిర్వహించగలదని కూడా శ్రీ నంబూద్రిపాద్ ప్రకటించారు.

బొంబాయిలోని అయిదు లోక్‌సభ స్థానాలలోనూ కాంగ్రెసు అభ్యర్థులకు పోటీగా మినన్, గోఖలే, ఆత్రే, డాంగే, ఫెర్నాండెజ్‌లు పోటీ చేస్తున్నారు. భారత రాజకీయాలలో కీలకస్థానంవహిస్తున్న, బొంబాయి నగర జీవితంపై ఈ పోటీ గొప్ప ప్రభావాన్ని కలిగిస్తుందనటానికి సందేహంలేదు.

ఈ ఎన్నికల ఫలితంగా నూతన ప్రజాతంత్ర శక్తులు ఆవిర్భవించి తీరుతాయి. తమలో తమకెన్ని విభేదాలున్నా దేశాన్ని మతవాద మితవాద కూటంలో పడిపోకుండా నిరోధించే కార్యక్రమ నిర్వహణకు అవి పథకంవేసి తీరుతాయి.

కాంగ్రెస్‌ప్రభుత్వ పతనం, ఆ పార్టీ విచ్ఛిన్నం, ఆ స్థానంలో నూతన ప్రజాతంత్ర శక్తుల ఆవిర్భావం ఏ మేరకు జరుగుతుందో అమేరకు భారతదేశ భవిష్యత్తు ఎన్నికల తరువాత ఆశాజనకంగా రూపొంది తీరుతుంది.

— బలరామమూర్తి

కాశ్మీర్‌లో చీఫ్ ఎలక్షన్ కమీషనర్ పర్యటన

నామినేషన్ల త్రోసివేతపై వచ్చిన ఫిర్యాదుల పరిశీలనకు

న్యూఢిల్లీ, జనవరి 27

ప్రతిపక్షాల అభ్యర్థుల నామినేషన్ పత్రాలను అధిక సంఖ్యలో కాశ్మీరులో దుర్వినియోగంగా పరిశీలించేందుకై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం ఈనెల 30, 31 తేదీల్లో కాశ్మీర్‌లో పర్యటిస్తారు.

పాలకపార్టీ అభ్యర్థులను పోటీలేకుండా గెలిపించేందుకై రాష్ట్ర ప్రభుత్వం 'దమనకాండ పద్ధతులను' అవలంబించిందని జాతీయ మహాసభ నాయకులు శ్రీ బక్షీ గులామ్ మహమ్మద్ ఇంకా పెక్కుమంది ప్రతిపక్షాల నాయకులు ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదుచేశారు.

12 అసెంబ్లీ స్థానాలకు, ఒక పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికైన అనంతనాగ్‌జిల్లాలో శ్రీ సుందరం పర్యటిస్తారు. శ్రీ సుందరం బారాముల్లా, శ్రీనగర్ జిల్లాలలో కూడా పర్యటిస్తారు.

శ్రీ సుందరం తన పర్యటన సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన ఇతర విషయాలను కూడా పరిశీలిస్తారు.

తిరువూరు నియోజక వర్గంలో

ఇండిపెండెంట్ అభ్యర్థి

శ్రీ ఇనపనూరు వెంకటస్వామిని గెల్పించండి

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ప్రకటన

విజయవాడ, జనవరి 28

తిరువూరు అసెంబ్లీ నియోజక వర్గం నుండి యిండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ ఇనపనూరు వెంకటస్వామి తనకు కంకికొడవలి ఎన్నికల గుర్తును యివ్వవలసిందిగా పార్టీని కోరారు. వారికి కంకికొడవలి గుర్తును యివ్వటానికి ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది. శ్రీ వెంకటస్వామిగారిని బలపర్చి గెలిపించ వలసిందిగా పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి చేస్తూంది.

ఉత్తరప్రదేశ్

ఉద్యోగుల సమ్మె విరమణకై ప్రభుత్వ యత్నాలు

లక్నో, జనవరి 27

గత 52 దినాలుగా రాష్ట్ర వ్యాపితంగా ఉత్తర ప్రదేశ్‌లో జరుగుతున్న ప్రభుత్వోద్యోగుల సమ్మెను విరమింపజేసేందుకు ప్రభుత్వం అనేక పద్ధతులను అవలంబిస్తున్నది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీపతిని చేతాకృపలనీ నేను కొంత మంది ఉద్యోగులను పిలిపించి మాట్లాడారు.

తాజా పరిణామాన్ని ఉద్యోగుల కార్యాచరణ సమితి పరిశీలించి, తన నిర్ణయాన్ని ముఖ్యమంత్రికి తెలుపగలదని, ఆ ఉద్యోగులు ముఖ్యమంత్రితో చర్చల అనంతరం చెప్పినట్లు తెలియ వస్తున్నది.

ఇదిలా వుండగా, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ పుష్పరాజాధ్‌సుల్ ఒకపత్రికా ప్రకటన చేస్తూ. సమ్మెను విరమించాలని తమకు తామే మైనపేసుకొనికొందరు చేస్తేప్రయత్నాల వల్ల ఎట్టి ఫలితం ఉండబోదని, వారి ప్రయత్నాలవల్ల ఇంకా చిక్కులు ఉత్పన్నం కాగలవని, సమ్మెను అనవసరంగా పొడిగించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.

కొందరు వ్యక్తులు తమంత తామే మధ్యవర్తులుగా వచ్చి వ్యవహరించటాన్ని ఆయన నిరసించారు. సమస్యా పరిష్కారానికి నిజంగా ఎవరికో సంప్రతింపులు జరిపితే ఫలితముంటుందో వారితోనే ప్రభుత్వం చర్చలు జరపాలని ఆయన అన్నారు.

ఇంకా కొద్ది రోజులవరకు సమస్యా పరిష్కారానికి పరిస్థితి మెరుగు కాకపోతే అరెస్టుకావటానికి తన సంసిద్ధతను ప్రకటిస్తానని. అప్పుడు ప్రభుత్వం తనతో నేరుగా సంప్రదింపులు జరుపవచ్చునని ఆయన తెల్పారు.

సచివాలయ కార్యాలయాలు నేడు కూడా దాదాపు నిర్మానుష్యంగానే వున్నాయి. రవాణాశాఖ, తదితర శాఖల కార్యాలయాలలోని పని పూర్తిగా స్తంభించివున్నది.

భారతదేశాన్ని అలీన పంథా నుండి మళ్ళించేందుకు కుట్ర

దేశీయ, విదేశీయ అభివృద్ధి నిరోధకుల కుట్రపై సోవియట్ పత్రికల హెచ్చరిక

మాస్కో, జనవరి 27

భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలందజేస్తూ భారతదేశాన్ని అలీన పంథానుండి ప్రక్కదారులు పట్టించేందుకు భారత్‌లోని అభివృద్ధి నిరోధకులు. కొన్ని విదేశీశక్తులు పని చేయటంపట అందోళన వ్యక్తం చేస్తూ సోవియట్‌పత్రికలు నిన్న వ్యాసాలు వ్రాశాయి'

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దాలో ప్రచురితమైన ఒకవ్యాసంలో భారత దేశం స్వాతంత్ర్యానంతరం వివిధ రంగాలలో కొంతఅభివృద్ధిని సాధించినప్పటికీ స్వాతంత్ర్యంవచ్చిన నాటినుండీ గుత్తపెట్టుబడుల స్థానంపటిష్టవంత మౌతూ వున్నది. ఇప్పుడు ఎన్నికల పోరాటం ఆరంభమైంది. దేశీయ విదేశీయఅభివృద్ధినిరోధకుల ప్రయోజనాలపట్ల ప్రగాఢాసక్తిని వ్యక్తం చేసే అభివృద్ధి నిరోధక పార్టీలు, వామపక్ష శక్తుల మధ్యగల అనైక్యతను అనలాగా తీసికొని దాడులు సాగిస్తున్నాయి" అని పేర్కొన్నారు.

"స్వాతంత్ర్యం నాటి నుండీ ఇన్ని సంవత్సరాలుగా అభ్యుదయ కాముకశక్తులను, అభివృద్ధి నిరోధక శక్తులను నిరంతర పోరాటం సాగిస్తున్నది. భారత ప్రజల మౌలిక ప్రయోజనాలను, ఆశయాలైన శాంతి, సమాజ పురోగతి, ప్రజాస్వామ్యాలనుమట్టుచేయాలనే లక్ష్యంతో అభివృద్ధి నిరోధక శక్తులు పనిచేస్తున్నాయి' అని సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' వ్రాసింది.

జైపూర్‌లో జగ్‌జీవన్ రామ్‌కు పరాభవం

జైపూర్, జనవరి 27

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ దేశీయ కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభను ఎత్తివేసుకోవలసి వచ్చింది.

రైలు ఛార్జీలను పెంచే ప్రయత్నం

న్యూఢిల్లీ, జనవరి 27

సరుకులరవాణా రేట్లను, ప్రయాణీకుల రైలు ఛార్జీలను ప్రభుత్వం త్వరలో పెంచనున్నట్లు వాధిగా తెలుస్తున్నది. అయితే రైల్వేబడ్జెట్ సమర్పించిన వెంటనే హెచ్చింపు రేటును అమలు జరిపేది, లేక ఎన్నికల అనంతరం కొత్త రేట్లను అమలులోకి తీసుకువచ్చేది స్పష్టంగా తెలియరావటంలేదు. ఏదియైనా రవాణా రేట్లు, ప్రయాణీకుల ఛార్జీలు పెరగటం మాత్రమే ఖాయం.

రైల్వే బోర్డు అధ్యక్షులు శ్రీ జి. డి. ఖాండెల్వాల్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వచ్చే సంవత్సరం రైల్వేలాభ ఆర్థిక పరిస్థితి అసహ్యంగా వుండేటట్లున్నదని అన్నారు.

వాణిజ్య పరిశ్రమ రంగాల్లో మందగొడితనం వల్ల, గూడ్సురవాణాద్వారా అదాయం రాలేదని ఆయన అన్నారు.

ధరల పెరుగుదలవల్ల, రైల్వే సిబ్బందికి కరువుభత్యం పెంచినందున అధిక వ్యయమైనదని అన్నారు.

వచ్చే సంవత్సరం రైల్వే బడ్జెట్ లోటు బడ్జెట్ కాగలదని ఇక్కడ వాధిగా తెలియవచ్చింది.

ప్రభుత్వ అసత్య ప్రచారానికి ఖండన

ప్రభుత్వ ప్రెస్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుని ప్రకటన

హైదరాబాద్, జనవరి 27

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రెస్‌ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యకర్త శ్రీ వి. వీరాస్వామి నేడు ఈ క్రింది ప్రకటన పత్రికలకు విడుదల చేశారు.

బాలెట్ పేపర్ల ముద్రణ గురించి, ముద్రణాలయ డైరెక్టర్ చేస్తున్న అసత్య ఆరోపణలను, ప్రభుత్వ ప్రెస్‌లోని వాస్తవ పరిస్థితిని ప్రజల దృష్టికి తీసుకొని వచ్చుటకు ఈ ప్రకటన చేశాం.

సంయుక్త కార్యాచరణ సమితి అదేశాను సారం, ప్రభుత్వ ప్రెస్‌లోని 3,300 మంది ఉద్యోగులు జనవరి 24 నుండి విజయవంతగా సమ్మెలో పాల్గొన్నారు.

250 మంది ఉద్యోగులుహాజరౌతున్నారనీ బాలెట్ ముద్రణ యదావిధిగా జరుగుతున్నదనీ, డిపార్టుమెంటు వారు ప్రచారం చేస్తున్నారు. ప్రజల అభిప్రాయాన్ని తికమక చేయుటకు, ఆత్మసంతృప్తికి ఈ అసత్య ప్రచార్న సాగిస్తున్నారు. తొలుత ప్రెస్ ఆవరణలో 90 మంది మిగిలారు. వీరిలో అధిక సంఖ్య గెజిటెడ్ అధికారులు. 30 మంది తిరిగి సమ్మెలో చేరారు. సమ్మెను విచ్ఛిన్నం చేయాలన్న దృష్టితోనే వాస్తవ సంఖ్యను మరుగుపరచి అధికారులుఅధికంగా చెబుతున్నారు.

కనీసం ప్రాథమిక నియోజక వర్గాల బాలెట్‌ల ముద్రణ పూర్తయిందా అని ఆయన ప్రశ్నించారు. ఒక్కొక్క నియోజక వర్గ ముద్రణకు 7 గంటలు వ్యవధి తీసుకుంటుంది, ఇంతవరకు ఒక్క నియోజక వర్గం పని కూడా పూర్తికాలేదు.

అర్ధరాత్రివేళ కొంతమంది కార్మికులను ప్రభుత్వ జీపులలో, పోలీసుల రక్షణతో తీసుకెళ్ళి, తిరిగి వారిని ఇళ్ళకు రానివ్వటం లేదని కొన్ని కుటుంబాల నుండి యూనియన్‌కు వార్తలందాయి. ఈ విధంగా కార్మికులను నిర్బంధించటాన్ని ఖండించమని ప్రజాస్వామిక వాదులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

సమ్మెను విచ్ఛిన్నం చేయుటకు పోలీసులు వహిస్తున్న పాత్రను ఆయన నిశితంగా ఖండించారు. ప్రెస్ కార్యాలయానికి 2 వర్గాలగుల దూరంలో వుండగానే ఉద్యోగులపై లాఠీఛార్జి చేయటం, కొందరిని అరెస్టు చేయటం, అక్రమ కేసులను బనాయించటాన్ని ఆయన నిరసించారు.

ఎన్ని అసత్య ప్రచారాలు జరుగుతున్నప్పటికీ, పోలీసు అత్యాచారాలను సహించి రాష్ట్రంలోని 4 లక్షలమందితో కుమ్మక్కు కలిపి ప్రెస్ ఉద్యోగులు 3,400 మంది ఈ చారిత్రక సమ్మెలో పాల్గొంటారని ఆయన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రెస్ ఉద్యోగుల యూనియన్ తరపున హామీ యిచ్చారు. కోర్కెలు నెరవేరే వరకు వారు సమ్మెలో పాల్గొంటారని నొక్కి చెప్పారు.

కంకిపాడు పార్టీ సభ్యుల సమావేశం

విజయవాడ, జనవరి 27

కంకిపాడు శాసనసభ నియోజకవర్గ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల జనరల్‌బాడీ సమావేశం 29 వ తేదీ ఆదివారం కంకిపాడు సినిమా హాలులో జరుగుతుంది.

శ్రీ లక్ష్మణస్వామి అభ్యర్థిత్వాన్ని జిల్లా కార్యవర్గం ఉపసంహరించిన దృష్ట్యా పార్టీ నిర్వహించ వలసిన కార్యక్రమం, పార్లమెంటు అభ్యర్థి విజయానికి సాగింప వలసిన కృషిని గూర్చి చర్చించి నిర్ణయించుకొనుటకు ఈ సమావేశం జరుగుతున్నదని నియోజకవర్గ పార్టీ కమిటీ ప్రకటిస్తున్నది.

కనీసావసర ప్రాతిపదికపై వేతన నిర్ణయం

4-వ తరగతి రైల్వే ఉద్యోగుల డిమాండ్

జైపూర్, జనవరి 26

15 వ కార్మిక మహాసభ ఏకగ్రీవ సిఫారసుకు అనుగుణంగా కనీసావసర ప్రాతిపదికపై వేతనాలు నిర్ణయించాలని 4 వ తరగతి రైల్వే ఉద్యోగుల అఖిల భారత మహాసభ డిమాండ్ చేసింది.

అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య అధ్యర్యాన ఈ సభ జరిగింది.

ప్రభుత్వంక్రింద పనిచేసే సాధారణ కార్మికులకంటే ప్రైవేటు రంగంలో పనిచేసే కార్మికులకు ఎక్కువ వేతనం లభిస్తున్నదని మహాసభ పేర్కొన్నది. ధరలు రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా, నిజవేతనాలు పడిపోయి, కార్మికుల జీవనస్థితి దుర్భరమవుతున్నదని మహాసభ పేర్కొన్నది.

నాల్గవ తరగతి ఉద్యోగుల పని పరిస్థితిని పరిశీలించిన కమిటీ సిఫారసులను ప్రభుత్వం వెంటనే అమోదించాలని మరో తీర్మానంలో కోరింది.

గుంటూరు కాంగ్రెసు సభలో గలాభా

(1 వ పేజీ తరువాయి)

ఏం చెబుతారు అని ప్రజలు ముఖాముఖి ప్రశ్నించారు.

శ్రీ రమురామయ్య సమాధాన మిస్తూ "పెప్పాసుగా వ్యత్యాసాలు సబబుకావని. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం యస్. జి. వోలు పరిష్కారం కుదుర్చుకోవాలి. సబ్సిడీలు కావాలంటే కేంద్రం నుండి నేనూ, సంజీవరెడ్డిగారు గట్టిగా ప్రయత్నిస్తాం. వారి కోర్కెలు న్యాయమైనవే. మాకెవరికీ అభ్యంతరం లేదు" అంటూ తన ఉపన్యాసాన్ని ప్రారంభించి ఇలా అన్నారు.

ఇది నాల్గవ పరీక్ష: ఇది పాసయితే సేమి. సే. పాసయినట్లే; ఇదెందుకు మారితే సమస్యలూ మారతాయా?

ఇంకో పార్టీ వస్తే తెస్తుందా? 15సంవత్సరాల్లో పైకుదంం చేయమంటే ఎట్లాసాధ్యం?

ఇది సబబా? బయటినుంచి వచ్చి మనల్ని ఎవరూ రక్షించరు: నిజ్జరం పుచ్చాలి అంటూ తలా ఉపన్యాసాన్ని కొనసాగించారు.

స్టేజీమీదకు వెళ్లవలా జనం త్రోసుకు వచ్చారు. గత్యంతరంలేకపూర్తుచేసారు.కాంగ్రెసు అభ్యర్థులూ, కేంద్ర మంత్రులూ పోలీసుల సాయంతో జనంలోనుండి బయటపడ్డారు.

సభకు ముందు ఎడ్లు, లారీలు, తప్పెట్లతో హోరేగింపు జరిపారు.

హారేగింపులో పాల్గొన్నవారు కాంగ్రెస్ వర్కర్లుకారని, కిరాయి మనుషులు అని ప్రజలు చెప్పుకొంటున్నారు.

అనియా అభివృద్ధి బ్యాంకు అధ్యక్షులు తరేజి తాతనాని సుమీలానుండి 24 వ భారత దేశానికి వచ్చారు.


ఈగుర్తు పైనే మీ ఓటు
ముద్రవేయ ప్రార్థన
కమ్య

పెకింగ్‌లో రెడ్‌గార్డుల ప్రదర్శన

సోవియట్ నాయకులపై పెకింగ్ డైలీ దూషణలు

పెకింగ్, జనవరి 27

వేలాది రెడ్‌గార్డులు, మావో అనుచరులు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకులను బండబూతులు తిడుతూ, యీరోజు పెకింగ్‌లోని సోవియట్ రాయబార కార్యాలయం ముందు విశృంఖల ప్రదర్శన జరిపారు.

మాస్కోలో చైనా విద్యార్థులపై సోవియట్ పోలీసులు అమెరికాలో హార్లక్స్‌విల్లా శ్వేత జాతిఅహంధావులుమాదిరి దౌర్జన్యాలు చేస్తున్నారని ఆరోపిస్తూ పెకింగ్ పీపుల్స్ డైలీ నేడొక సంపాదకీయంరాసింది.

"సోవియట్ రివిజనిస్టు పందులను గట్టి దెబ్బతీయాలి" అంటూ ఈ పత్రిక చైనా వాసుల్ని కవ్వించింది.

నిన్నటిదాకా పెకింగ్‌లో ఓ పదిగంటల పాటు ఊరేగులాగే రెడ్‌గార్డులు స్వైర విహారం చేశారు.

రెడ్‌గార్డులు అరాచకంగా ప్రవర్తిస్తున్నట్టు ఒప్పుకోలు

పాఠశాలలు తిరిగి తెరవడానికి మావో వర్గం యోచన

లోకియో, జనవరి 28

చైనాలో రెడ్‌గార్డుల చర్యలు అరాచక పరిస్థితికి దారి తీస్తున్నమాట నిజమేనని మావో ముఖ్య శిష్యుడు చెన్‌పోటాయి ఇప్పుడు అంగీకరిస్తున్నారు.

ప్రాథమిక, ఉన్నత విద్యా సంస్థలను త్వరలో తిరిగి తెరుస్తామని, 15 సంవత్సరాలలోపు వయస్సుగల విద్యార్థులంతా పాఠశాలలకు తిరిగి పోవలసి వుంటుందని చెన్‌పోటా వెల్లడించారు.

నేడు పెకింగ్‌లో వెలసిన రెడ్‌గార్డుల పోస్టర్లలో ఈ విషయాన్ని వెల్లడించారు.

చైనాలో మావో మొదలు ప్రారంభించిన 'సాంస్కృతిక విప్లవం' రథసారథి చెన్‌పోటా యింకా ఇలా తెలిసినట్టు రెడ్‌గార్డుల పోస్టర్లు వెల్లడించాయి.

"మన నేర్పుకొనడానికి స్కూళ్లకెళుతున్న రెడ్‌గార్డులు కోతి చేష్టలు సాగించారు. పెకింగ్‌లో సాంస్కృతిక విప్లవం సాగిందదానికి వచ్చిన ప్రాథమిక, ఉన్నతపాఠశాలల విద్యార్థులు విచక్షణా రహితంగా ప్రభుత్వ కార్యాలయాలపై దాడిచేసి, అరాచక పరిస్థితులను సృష్టించారని" చెన్‌పోటా ఒప్పుకొన్నారు.

సింకియాంగ్‌లో మావోవర్గానికి విషమ స్థితి

సోవియట్ సరిహద్దు నగర చైనా రాష్ట్రమైన సింకియాంగ్‌లో మావోవర్గం అత్యంత విషమ పరిస్థితిలో పడిపోయినదని పెకింగ్‌లో వెలిసిన రెడ్‌గార్డు పోస్టర్లలో వెల్లడించారు.

అక్కడకు పంపబడిన సైన్యం కూడా మావోవర్గాన్ని ఆదుకొనడానికి ముందుకు రావడం లేకపో. నిన్న పెకింగ్‌లో జరిగిన మొదటి బహిరంగ సభలో రెడ్‌గార్డులు ఫిర్యాదు చేశారు.

తనకు సహాయం చేయాలని షిహ్వా నగరంలోని రెడ్‌గార్డులు స్థానిక సైనికాధికారిని కోరగా, రెడ్‌గార్డుల అదేశాలుపాటించడానికి ఆ అధికారి నిరాకరించి, పెకింగ్‌లోని రక్షణ మంత్రి లిన్‌పియావోకు ఆ అభ్యర్థనను పంపించారని ఆ పోస్టరులో వివరించారు.

జర్మోలి నగరంలోని రెడ్‌గార్డులు మొన్న ఒకచోట సమీకృతం కావడానికి ప్రయత్నించగా స్థానిక అధికారులు దానిని కొనసాగనివ్వలేదనికూడా ఆ పోస్టరులో తెలిపారు.

తరువాత వెలువడిన పోస్టరులో షిహ్వాలో పరిస్థితి మరింత విషమించినదని తెలిపారు.

సింకియాంగ్‌లో తిరుగుబాటు

సింకియాంగ్‌లో ఇప్పుడు జరుగుతున్నది కేవలం ప్రజాతిరుగుబాటులను అణచడం కాదని "విప్లవ ప్రతీకారుకు తిరుగుబాటు" అని రెడ్‌గార్డులు వర్ణిస్తున్నారు.

ఉర్మిచి నగరంలోని రెడ్‌గార్డుల కేంద్రం యిప్పుడు పుట్టుకలో వున్నదని తాజాగా వెలువడిన పోస్టరులో తెలిపారు.

వియత్నాం సమస్య పరిష్కారం పట్ల భారత్ వైఖరి

హనోయ్‌లో భారత దౌత్య ప్రతినిధి ప్రసంగం

హనోయ్, జనవరి 27

అంతర్జాతీయ కంట్రోలు కమీషన్ అధ్యక్ష హోదాలోనూ, వ్యక్తిగతంగానూ, భారతదేశం వియత్నాం వివాదం గౌరవ ప్రదంగా పరిష్కరించబడేందుకు తన శక్తి సామర్థ్యాలన్నింటిని వినియోగించగలదని ఉత్తర వియత్నాంలోని భారత దౌత్యప్రతినిధి శ్రీ పి.ఎస్.ధన్యా గతరాత్రి ఇక్కడ భారతరిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

ఈసభకు ఉత్తర వియత్నాం విద్యామంత్రి శ్రీ గుయాన్‌వాన్ హుయెన్, విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ గుయెన్ కోథాచ్ హాజరయ్యారు.

వియత్నాం సమస్యా పరిష్కారంపట్ల భారతదేశం ప్రదర్శిస్తున్న మౌలికసందేహాన్ని స్పష్టమైందని భారత దౌత్యప్రతినిధి తన ప్రసంగంలో చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"మా ప్రధాని, ఇతర నాయకులు 1954 జెనీవా ఒప్పందాలను పూర్తిగా అమలు పరచాలని పెక్కుమార్లు విజ్ఞప్తి చేశారు. ఉత్తర వియత్నాంపై దేశరక్షణా దాడులు దాడిని ఆపివేయాలని వియత్నాం ప్రజలు తమ భవితవ్యాన్ని వారేస్వయంగా స్వేచ్ఛగా, విదేశీ జోక్యం లేకుండా రూపొందించుకునేందుకు వీలుగా విదేశీ బలగాలను ఉపసంహరించాలని భారతదేశం కోరుతున్నది.

ఏరీతి సంప్రదింపులైనానసరే దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటనను ప్రధాన భాగస్వామిగా గుర్తించవలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

చైనా దౌత్య ప్రతినిధులతో సహా దాదాపు 200 మంది అంతర్జాతీయ క్లబ్‌లో జరిగిన భారత రిపబ్లిక్‌దినోత్సవాలకు హాజరయ్యారు.

రిపబ్లిక్ దినోత్సవ అధికార కార్యక్రమాల బహిష్కరణ

విజయవాడ, జనవరి 27

జనవరి 26 వ తేదీ సాయంత్రం ఇక్కడ యన్. జి. ఓలు, ఉపాధ్యాయులు, నాల్గవ తరగతి ఉద్యోగులు మొత్తం 1200 మంది పెద్ద ప్రదర్శన జరిపారు, ప్రదర్శన అనంతరం యన్.జి.ఓ.హోంవద్దనమావేశమయ్యారు వివిధ సంఘాలకు చెందిన ప్రతినిధులు ప్రసంగించారు. ఈ సమ్మె ఫలితంగా ప్రభుత్వ కార్యాలయాలన్నీ కళావిహీనంగా ఉన్నవి. పని నిర్వాహణ పూర్తిగా మూలపడింది.

26 వ తేదీన రిపబ్లిక్ దినోత్సవ అధికార కార్యక్రమాలను బహిష్కరించి, యన్. జీ. వోహోంవద్ద రిపబ్లిక్ డే జరుపుకున్నారు. శ్రీ యం. సూర్యనారాయణమూర్తి, యం. పి ఉద్యోగుల డిమాండ్లను బలపరుస్తూ ప్రసంగించారు.

స్థానిక వ్యాపారస్తులు, పిల్లలకు స్వీట్సు, ఉద్యోగులకు ఫలహారం ఇచ్చారు.

సోంపేటలో

సోంపేట తాలూకాలోని రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, శాంతియుతంగా 4వ రోజు తమ సమ్మెను కొనసాగించారు, సూటికీమూరు పాక్షిక సమ్మె విజయవంతమైంది. పాఠశాలలు కార్యాలయాలన్నీ మూసివేయబడి వున్నవి.

రిపబ్లిక్ దినోత్సవ అధికార కార్యక్రమాలను బహిష్కరించి రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకున్నారు. యన్.జి.ఓల అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు, ఉద్యోగులందరూ స్వీట్సు పంచారు.

సూజీవీడులో

జనవరి 27 వ తేదీన కూడా ప్రభుత్వోద్యోగుల సమ్మె నూటికి నూరుపాళ్ళు విజయవంతంగా జరిగింది.

26 వ తేదీన సమితి కార్యవరణ ఆదేశానుసారం సమ్మె చేస్తున్న ప్రభుత్వోద్యోగుల సర్వ సభ్య సమావేశం జరిగింది, విస్తరణ శాఖాధికారి శ్రీ కె. సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి 500 మందికి పైగా హాజరయ్యారు. వీరిలో మల్టీపర్పస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, దాదిశల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఉన్నారు. పి. శ్రీరామమూర్తి, ఎం. ఎల్. సి. ప్రసంగించారు, సమ్మెను నూటికి నూరుపాళ్ళు విజయవంతంగా నిర్వహించాలనిఅడగైన సమ్మెలకుఅయనప్రజ్ఞప్తిచేశారు.

ఉయ్యూరు ప్రాంతంలో ఉద్యోగుల ప్రదర్శన

ఉయ్యూరు పంచాయితీ సమితి పరిధిలో గల 20 గ్రామాలలో ఉద్యోగులచే 27-1-67 వ తారీఖున సుమారు 150 సైకిళ్లతో పెద్ద పూలేగింపు, జీతము పెంపుదలకు సంబంధించిన వినాదాలతో జరపబడినది. నేడు కంకిపాడు, పుయ్యూరు, గన్నవరంలలో యన్. జి. వో. కార్యవర్గి శాన్నాకృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీమన్నారాయణ పర్యటించి వచ్చారు. అన్నిచోట్ల సమ్మె నూటికి నూరు పాళ్లు నేడు కూడ జయప్రదమయినది.

వ్యాపారం చేయదలిస్తే ఎవరూ అడ్డుపెట్టరని ప్రధానమంత్రి స్పష్టంచేసిన సంగతి అందరికీ తెలిసిందే."

హనోయికి మనం పంపే సరుకులు చైనాకు చేరతాయనే భయంతో 1962 లోనే ఉత్తర వియత్నాంతో వాణిజ్యం మానుకున్నామని, క్యూబాతోకొనసాగుతున్నదని చెప్పాను.

క్యూబా, ఉత్తర వియత్నాంలతో వ్యాపారంచేసే దేశాలను తింగిగింజిన్ యివ్వలేమని అమెరికా విధించిన షరతుల విషయంలో ప్రభుత్వవైఖరిని గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు అయన జవాబు చెప్పుతూ. మనకి యిష్టముంటే ఏ దేశంతో అయినా వ్యాపారం చేసుకోవచ్చు. ఇతర ప్రమోజనాలవ్యక్తిగా, మేలని భావించితే అమెరికా మనల్ని అడ్డుపెట్టలేదు" అని అన్నారు.

అమెరికా షరతులు లోబడే ఆ దేశం నుంచి ఆహార దిగుమతులకు ప్రభుత్వం అంగీకరించిందా? అన్న ప్రశ్నకు ప్రభుత్వ ప్రతినిధి ఇలా జవాబు చెప్పారు:

"ఉత్తర వియత్నాంతో తిరిగి మనం వ్యాపారం చేయదలిస్తే ఎవరూ అడ్డుపెట్టరని ప్రధానమంత్రి స్పష్టంచేసిన సంగతి అందరికీ తెలిసిందే."

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సమ్మె

ఊరేగింపులు; సభలు; నిరసన ప్రదర్శనలు

విజయవాడ, జనవరి 28

రాష్ట్రమంతటా రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె జయప్రదంగా సాగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ రెండిరోజుల సమ్మెలు, ప్రదర్శనలు జరిగినట్లుసేడు వార్తలువచ్చాయి. సభల్లో ఉద్యోగుల కోర్కెలను ప్రముఖులు బలపరుస్తూ ప్రసంగిస్తున్నారు.

అనంతపురం జిల్లా ఉరవకొండ, పెద్దపంపాపురాంతం, పాలకొల్లు, నర్సాపురం, ఒంగోలు, సత్తెనపల్లి, గుడివాడ, అమలాపురం, ఇచ్ఛాపురం, విస్సన్నపేట, పెదపూర, పెదనందిపాడు, తైకలూరు, మచర్ల, గూడూరు, తురగిరి, పెద్దాపురం తాలూకా, జనగాం, జమ్మలమడుగు, తాళ్ళరేవు సమితి, కాజ, నిర్వూర్ తాలూకా.

ఎన్. జి. వో. ల సమ్మెను సమర్థిస్తూ ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ బ్యాంక్ అండ్ అర్బన్‌బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎన్. పరంధామయ్య ఒక ప్రకటన చేశారు.

నందిగామలో

రిపబ్లిక్ దినోత్సవంరోజు నందిగామలోని యన్. జి. ఓలు, ఉపాధ్యాయులు, నాల్గవ తరగతి ఉద్యోగులు రిపబ్లిక్ దినోత్సవ అధికార కార్యక్రమాలను బహిష్కరించి, స్థానిక సోషల్ క్లబ్ ఆవరణలో ప్రత్యేకంగా రిపబ్లిక్ డే జరుపుకున్నారు.

కార్యాలయాలు, పాఠశాలలు కళావిహీనంగా ఉన్నాయి.

తమ సహేతుకమైన కోర్కెలను అమోదించేవరకు శాంతియుత సమ్మెను కొనసాగించాలని నిశ్చయించారు.

విజయపురిలో

ప్రభుత్వోద్యోగులు నాల్గవరోజు సమ్మె విజయవంతంగా జరిగింది. నేడు ఇంజనీరింగు సిబ్బందికూడా సమ్మెలో చేరారు. సాగర్ డాంలో పని స్తంభించిపోయింది.

మంగళగిరి సబ్‌తాలూకా ప్రాంతంలో ఉద్యోగుల సమ్మె

మంగళగిరి, జనవరి 28

కేంద్ర ప్రభుత్వంతో సమానం కరువుభత్యం యివ్వాలని, గడువుమీద 25 శాతం కరువుభత్యం పెంచాలని యితర కోర్కెలతో ఈనెల 24వ తేదీనుంచి సమ్మె చేస్తున్న యన్. జి. వోలు. ప్రభుత్వ ఉపాధ్యాయులు. నాల్గవ తరగతి ఉద్యోగులు, మెడికల్ ఉద్యోగులు నూటికి నూరుమంది సమ్మెను జయప్రదంగా నిర్వహించుకున్నారు. ప్రతిరోజు 70 నుంచి వందమంది వరకు ఈ సబ్ తాలూకాలోని యితర కేంద్రాలకు సైకిల్ ర్యాలి జరుపుకుని సమ్మెను బలపర్చుకూ ప్రజల సహకారాన్ని కోరుతూ ప్రచారం చేస్తున్నారు.

ఈ సమ్మె సందర్భంలో 24 వ తేదీన ప్రభుత్వోద్యోగులు సభ ఏర్పాటుచేసి. తమ సమ్మెను బలపర్చవలసినదిగా మంగళగిరి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థులను సభలో మాట్లాడవలసినిగా కోరారు. అందరూ అంగీకరించిన తరువాత వారి విధంగా ప్రచారం చేసుకొన్నారు.

ఆ రోజు జరిగిన బహిరంగ సభకు కమ్యూనిస్టుఅభ్యర్థి శ్రీ వేమూలపల్లి శ్రీ కృష్ణ, జనసంఘం అభ్యర్థి కె. కోటేశ్వరరావుకు మాత్రమే హాజరయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి గాని, మార్క్సిస్టు అభ్యర్థిగాని ఈ సభలో పాల్గొనలేదు.

ఈ సభకు మంగళగిరి బ్లాక్ ప్రాథమికోపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ వి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ యమ్. ప్రసాదరావు నిరసనం చేశారు. సభలో ఉద్యోగులు న్యాయమైన కోర్కెల కొరకు జరుపుతున్న సమ్మెను బలపర్చుతూ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కృష్ణ; జనసంఘం అభ్యర్థి కోటేశ్వరరావులు మాట్లాడారు. శ్రీ యమ్. జమరావు ఉద్యోగుల కోర్కెలను వివరించుకూ మాట్లాడారు.

తాలూకా యన్. జి. వో. అసోసియేషన్ కార్యవర్గి శ్రీ రాజారావు తమ న్యాయమైన కోర్కెలు బలపర్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

సమ్మె నాల్గవరోజు ప్రశాంతంగా జరుగుతున్నది. సమ్మెలో నూటికి నూరుమంది పాల్గొంటున్నారు. (వి. వి.)

కమ్యూనిస్టుపార్టీ నుండి భూక్యాలక్ష్మి తొలగింపు

వరంగల్ జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయం

హైదరాబాద్, జనవరి 28

వరంగల్‌జిల్లా కమ్యూనిస్టుసమితిసభ్యులు గా వున్న శ్రీ భూక్యాలక్ష్మి పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారన్నారని ఆయనను పార్టీనుండి తొలగించినట్లు తెలుస్తూ వరంగల్‌జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గి వర్గసమ్యులు శ్రీ కొండలర్లిగోపాలరావు ఈ క్రింది పద్ధతిగా ప్రకటిస్తున్నారు:

"శ్రీ భూక్యాలక్ష్మి వరంగల్‌జిల్లా కమ్యూనిస్టుసమితి సభ్యుడు. ఆయన కాంగ్రెసుకు అమ్ముడుపోయి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను వ్యతిరేకించి కాంగ్రెస్ వారికి ప్రచారం చేస్తున్నందున వారిని కమ్యూనిస్టుపార్టీనుండి శ్రీ భూక్యాలక్ష్మిని తొలగించడమైనది."

వీరికోరో ఇంతకు ముందెన్నడూ లేని విధంగా కమ్యూనిస్టులు పిలుపునివ్వడం చేస్తున్నారని శ్రీ జనుప్రకాశ్ నారాయణ్ అన్నారు.

రాష్ట్ర ఉద్యోగుల అకుంఠిత పోరాటం

5 రోజులుగా ప్రభుత్వయంత్రాంగం స్తంభన

హైదరాబాద్, జనవరి 28

సంయుక్త కార్యాచరణ సమితి ఆదేశాను సారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వోద్యోగులు కొనసాగిస్తున్న 7 రోజుల సమ్మె నేడు 5 వ రోజులో ప్రవేశించింది. సమ్మెజయప్రదంగా కొనసాగుతున్నది.

నేడుహైదరాబాద్ కార్యాలయాలలోని ఉద్యోగులు పనులకు హాజరుకాలేదు. సచివాలయ సర్వీసెస్ అసోసియేషన్‌కు చెందిన వారిలో కొద్దిమంది మాత్రం హాజరయ్యారు. రాష్ట్రంలో మొత్తం ప్రభుత్వ యంత్రాంగం గత 5 రోజులుగా పూర్తిగా స్తంభించిపోయింది.

సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ ప్రకటన

హైదరాబాద్, జనవరి 28

"విశ్వాసంతోనూ, కృతనిశ్చయంతోనూ, శాంతియుతంగా హుందాగా" సమ్మె కొనసాగించవలసినదిగా విజ్ఞప్తిచేస్తూ రాష్ట్ర ఉద్యోగసంఘాలసంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ డి. సత్యనారాయణరావు నేడొక ప్రకటన చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, అర్థికమంత్రులతో నేటి తెల్లవారుజామున పరకు కార్యాచరణ సమితి ప్రతినిధులు జరిపిన చర్చలనుగురించి ఆయన వివరిస్తూ కేంద్రంతో సమానంగా కరువుభత్యం ఇవ్వాలన్న కోర్కెను తాము పరిశీలిస్తామని చెప్పారు.

"గత కొన్నిమాసాల్లో అనేక రాష్ట్రాలు కేంద్రంతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం ఇచ్చాయి. మైసూరు ప్రభుత్వం దీనికితాజా ఉదాహరణ. దురదృష్టవశాత్తు మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తటస్థమే కేంద్రంతోసమానంగాకరువుభత్యం ఇవ్వవలసిన అవసరాన్ని అమోదించడం లేదు. కనీసం ఈ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదీ నుంచైనా కేంద్రంతో సమానంగా కరువుభత్యం ఇవ్వాలన్న డిమాండ్‌ను సైతం రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడానికి సిద్ధంగా లేదు.

కేంద్రంతో సమానంగా కరువుభత్యం ఇవ్వాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం సూత్రప్రాయంగాఆమోదించినప్పటికీప్రతిపాదనలో కార్యాచరణ భాగంపట్టేవరకు మొండివైఖరి అవలంబిస్తున్నది. అందువల్ల సమావేశ ప్రాతిపదిక ఏర్పడలేదు. ఈ దీర్ఘ సంభాషణలవల్ల ఫలితం లేకపోయింది. సంయుక్త కార్యాచరణ సమితి సమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది." అన్నారు.

వారంరోజుల సమ్మె నిరవధిక సమ్మెగా మారే అవకాశం లేకపోలేదని అయన చెప్పారు.

రాజమండ్రి

రాజమండ్రిలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నేడు ఐదవ రోజు సమ్మెను జయప్రదంగా కొనసాగించారు. రాష్ట్రమంత్రులతో కార్యాచరణ సమితి చర్చలను గురించి ఉద్యోగులలో గందరగోళం కల్పించే రీతిగా అపోహలతో వార్తలు ప్రకటించినందుకు నిరసనగా ఉద్యోగులు ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి పత్రికలను దహనం చేశారు. పుకార్లను నమ్మవద్దని కార్యాచరణ సమితి ఉద్యోగులకు విజ్ఞప్తిచేసింది. ఉద్యోగుల కోర్కెల పట్ల ప్రజానీకమూ, వాణిజ్యవర్గాలవారుసానుభూతి ప్రకటిస్తున్నారు. ఈనెల 31 వ తేదీన రాజమండ్రి పట్టణంలో పూర్తి హర్తాల్ జరుగుతుంది.

తాడేపల్లిగూడెం తాలూకాలో 2100 మంది సమ్మె

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం తాలూకాలో ఎన్. జి. వోలు, హైస్కూలు, ఎలిమెంటరీస్కూళ్ల ఉపాధ్యాయులు, 4వ తరగతి ఉద్యోగులు మొత్తం 2100 మంది నేడు 5 వ రోజు జయప్రదంగా సమ్మె కొనసాగించారు.

కార్యాచరణ సమితి చర్చల గురించి ప్రభుత్వ ప్రకటన గురించి రెండు తెలుగు దినపత్రికలు సమ్మెదార్లను తప్పుదోవపట్టించడానికి చేసిన ప్రయత్నాన్ని ఉద్యోగులందరూ గర్హించారు.

తెనాలి

తెనాలిలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమ్మె నేడు 5 వ రోజు జయప్రదంగా జరిగింది. తుదివరకూ సమ్మె పోరాటం కొనసాగించడానికి ఉద్యోగులు కృతనిశ్చయంతో వున్నారు.

3 వేలమంది ఉద్యోగులు ఈనెల 27 వ తేదీన ర్యాలీలు, బ్యానర్లు, తమ కోర్కెలను తెలిపే ప్లేకార్డులు ధరించి నగరవీధులలో ఊరేగింపు జరిపారు. అనంతరం ఉపాధ్యాయ సంఘ ప్రతినిధి శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఎన్.జి.వో హాలులో బహిరంగ సభజరిగింది. తెనాలి నియోజక వర్గంలో ఇండిపెండెంట్‌గా పోటీచేసే శ్రీబరాయయ్య చౌదరి తదితరులు ఎన్.జీ.వో.ల కోర్కెలను బలపర్చుతూ సభలో ప్రసంగించారు.

తాలూకాలోని కార్యాలయాలన్నీ, కోర్టులకోసం హాజరుమాత్రం పున్నాయి. కోర్కెలు పూర్తిగా నెరవేరే వర్యంతమూ ఈ పోరాటం సహకారాని ఉద్యోగులు కృతనిశ్చయంతో వున్నారు.

జనవరి 30 న సాసుభూతి సమ్మెకు నాగార్జున సాగర్ కార్మికుల నిర్ణయం

విజయపురి, (రాష్ట్ర) జనవరి 23

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు సమ్మెను బలపర్చుతూ ఈనెల 30 వ తేదీన సానుభూతి సమ్మె చేయడానికి నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఉద్యోగుల కార్మికుల యూనియన్ కేంద్ర వర్క్‌షాప్ కార్మిక యూనియన్లు తీర్మానించాయి.

జనవరి 30 న సెంట్రల్ డి. ఎ. దినోత్సవం

హైదరాబాద్ వాటర్‌వర్క్స్ ఎలక్ట్రిసిటీ పనివారి నిర్ణయం

హైదరాబాద్, జనవరి 28

హైదరాబాద్ వాటర్‌వర్క్సు, ఎలక్ట్రిసిటీ కార్మికులు ఈనెల 30 వ తేదీన "కేంద్ర కరువుభత్య దినోత్సవం" జరపడానికి నిశ్చయించుకొన్నారు. ఈ సంస్థలలోని కార్మికులు ఆ రోజున నిరసన బ్యాడ్జీలను ధరించి ఊరేగింపులు జరిపి సాయంత్రం బహిరంగ సభ జరుపుతారు.

సమ్మె కొనసాగింపు నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

ముఖ్యమంత్రితో సమావేశాలు జరిపారు.

ముఖ్యమంత్రి 4కోట్ల రూపాయలసేరకైతే హామీ యిస్తామన్నట్లూ, ఉద్యోగుల ప్రతినిధులు 7 కోట్ల రూపాయల తమ డిమాండును పునరుద్ఘాటించినట్లూ శ్రీ శ్రీరాములు సాయంత్రం పత్రికల వారితో చెప్పారు.

వేతనాలలో 25 శాతంపెంటనే పెంచాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

అన్ని తరగతులకు సంబంధించిన రాష్ట్రోద్యోగులకు 4.2 కోట్ల రూపాయలు. గ్రామోద్యోగులకు 0.8 కోట్ల రూపాయలు యివ్వడానికి తాము సిద్ధంగా వున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. దీనివల్ల మొత్తం 5 కోట్ల రూపాయలు యిస్తున్నట్లు అవుతుందని ఆయన అన్నారు.

గుంటూరు లారీ ప్రమాదంలో బాలిక మరణం

గుంటూరు, జనవరి 27

ఈ రోజు మధ్యాహ్నం 1 గంట సమయంలో అమరావతి రోడ్డుపైన తెనిపోయిన కాంగ్రెస్ తోరణాలను ఏరుకోవడానికి వెళ్ళిన 10, 12 సంవత్సరాల వయసుగల యాదవుల బాలిక లారీక్రిందపడి మరణించింది.

ఇండొనీషియా-పాక్ సైనిక సరఫరా ఒప్పందంరద్దు

న్యూఢిల్లీ, జనవరి 27

పాకిస్తాన్‌కు రక్షణసామగ్రి సరఫరాచేసే నిమిత్తం, ఇండొనీషియా యిదివరకటి ప్రభుత్వం పాకిస్తాన్‌తో చేసుకొన్న ఒప్పందాన్ని ఇండొనీషియా ప్రభుత్వం రద్దు చేసింది.

ఇండొనీషియా, పాకిస్తాన్‌కు యిచ్చిన బోటులువంటి రక్షణ సామగ్రి కొంత తిరిగి పంపివేయ బడిందనీ యింకా కొంత సామగ్రి తిరిగి పంపివేయ బడుతున్నదనీ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

నర్సీపట్నం కాంగ్రెస్ అభ్యర్థి దౌర్జన్య చర్యలు

నర్సీపట్నం, జనవరి 28

నర్సీపట్నం స్థానం నుండి పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సూర్యనారాయణరాజు, ఆయనపై పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఆనంద లక్ష్మణరావు ఆయన అనుచరులను కోటాపట్ల, కైలాసపట్నం గ్రామాల్లోకి రానివ్వకుండా అటకాయిస్తూ దౌర్జన్య చర్యలు జరుపుతున్నట్లు శ్రీ లక్ష్మణరావు ఎన్నికల ఏజెంట్ శ్రీ ఎస్. రామమూర్తి తెలుపుతున్నారు.

ఈనెల 27 వ తేదీన శ్రీ లక్ష్మణరావు కోటాపట్ట, కైలాసపట్నం గ్రామాలలో బహిరంగసభలు జరపడానికి వెళ్ళగా కాంగ్రెస్ అభ్యర్థి, పంచాయతీ అధ్యక్షులు, గ్రామ మున్సబులద్వారా వీరిని అటకాయించి అడ్డుకొన్నట్లు చెప్పబడు తున్నది.

ఈ విషయాన్ని శ్రీ లక్ష్మణరావు సబ్ కలెక్టరుకూ, పోలీసు అసిస్టెంట్ సూపరింటెండెంటుకూ ఫిర్యాదు చేశారు.

గుజరాత్ ముఖ్యమంత్రి కారుపై రాళ్ళు

అహమ్మదాబాద్, జనవరి 27

గతరాత్రి ఇక్కడకు 15 మైళ్ల దూరంలో వున్న దహెగామ్ పట్టణంలో గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ కారు మీద, స్వతంత్రపార్టీ కార్యకర్తలు రాళ్ళు విసిరారు.

ముఖ్యమంత్రి కారు డ్రైవరు తీవ్రంగా గాయపడ్డాడు.

కారులో ప్రయాణిస్తున్న గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ త్రిభువన్ దాస్ పటేల్ ఎలాగోలాగు తప్పించుకొని బయటపడ్డారు. తీవ్రంగా గాయపడిన డ్రైవరును స్థానిక ఆస్పత్రిలో చేర్చారు.

"అతివాద" కమ్యూనిజం: ఒక బాలారిష్టం

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ మహాధినేత, మహామహోపాధ్యాయులు, సోవియట్ రాజ్య నిర్మాత రచించిన ఈ మౌలిక గ్రంథం, ఆ రోజుల్లో అనేకమంది కమ్యూనిస్టులను పట్టుకుపీడిస్తున్న అతివాద, ఒంటెత్తు దుస్సాహసిక ధోరణులను అతి నిశితంగా దుయ్యబట్టింది. మార్క్సిస్టు వ్యూహాన్ని, ఎత్తుగడలను అది బహు చక్కగా వివరిస్తున్నది. వర్తమాన సజీవ ప్రాధాన్యం కలిగిన గ్రంథం అది.

పేజీలు 160, వెల: రు. 0-60

పోస్టేజి అదనం — ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్

మార్క్సిస్టు లెనినిస్టు మూల సూత్రాలు

	పేజీలు	రు. పై.
1. గతితార్కిక భౌతికవాదం	250	1.50
2. చారిత్రక భౌతికవాదం	194	1.50
3. పెట్టుబడిధారీవిధానపు అర్థశాస్త్రం	194	1.50
4. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సిద్ధాంతం, ఎత్తుగడలు	398	1.50
5. సోషలిజం, కమ్యూనిజం	421	1.50

ప్రతమ ముద్రణ అంతర్జాతీయ కమ్యూనిస్టు ప్రగతిశీల, ప్రజాతంత్ర ఉద్యమం ప్రశంసలను పొందనగిలింది. ఇది తమకు ఎంతో సహాయకరంగా వుందని అనేకమంది మార్క్సిస్టు ప్రచారకులు, అధ్యాపకులు ఉగ్గడించారు. ఒక సమగ్రమైన శాస్త్రంగా మార్క్సిజం, లెనినిజాన్ని సులభగ్రాహ్యమైనరీతిలో శాస్త్రీయ పద్ధతిలో ఈ గ్రంథాలు వివరిస్తున్నవని వారు పేర్కొన్నారు. "మొదటి ముద్రణ స్వరూప, స్వభావాలతో ఎట్టి మార్పు రాకుండా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంలోకు సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు 22 వ మహాసభ ఆమోదించిన ఇతర తాజాపెండ్లలోనూ గల అమూల్యమైన భావాలను పొందుపర్చటం ద్వారా రెండవ ముద్రణ మరింత పరిపుష్ట మొనర్చబడింది. మొదటి ముద్రణపై పత్రికలు ప్రకటించిన సమీక్షలలోను, పాఠకులు లేఖలలో వెలిబుచ్చిన సూచనలను దృష్టిలో ఉంచుకొని రెండవముద్రణ రూపొందించబడింది.

పోస్టేజి అదనం — ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్ బజార్, హైద్రాబాద్

రేడియో

సోమవారం జనవరి 30
శక 1888 ★ మాఘ : 10

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం : 6.00 వందేమాతరం. సుప్రభాతం. ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా; 6.45 సూక్తి ముక్తావళి; 6.50 బజారు రేటులు; 6.55 విరామసంగీతం; 7.00 తె. వా; 7.15 హైదరాబాద్ వలె; 7.30 హై. రిలే; 7.45 సంగీత కళిక (జానియర్లకు); 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 హైదరాబాద్ వలె; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం : 11.45 ఉ॥ పాఠశాలలకు (హై. రి.); 12.05 వరాల సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 అపూర్వ త్యాగరాజ కృతులు; 1.30 ఆం. వా; 1.40 హిం వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం, పద్యపఠనం; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 వాద్య బృందం; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 పింటసీమలు; 7.00 తె. వా; 7.15 హైదరాబాద్ వలె; 7.30 హై. రిలే; 7.45 ఫిల్మ్ సంగీతంనుండి భజనలు; 8.30 విశ్వవిద్యాలయాలకు; 8.45 భజనలు; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామసంగీతం 9.30 త్యాగరాజ ఆరాధనోత్సవం (తి. రిలే.); 10.30 ఆం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం-మంగళ ధ్వని-కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 ఆం.వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 ఎమ్. ఎల్. ప్రవుల; 7.30 సంస్కృత పాఠం; 7.45 లక్ష్మీకు సంగీత్; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 నీతార్; 9.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉ॥ పాఠశాలలకు; 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 స్త్రీల కార్యక్రమం (హిందీ): 1.30 ఆం. వా; 1.40 చిత్రపట్ సే; 1.50 తె. వా: 2.00 లలిత సంగీతం; 2.10 ఉ. వా: 2.20 మరాటీ పాటలు; 2.30 హైదరాబాదు; 2.50 సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; 5.50 ఎద్యుపఠనం; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ప్రాం. వా (ఉర్దూ); 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యావసాయిక విషయాలు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.30 సర్వోదయ సిద్ధాంతం - చర్చ; 7.45 చిత్రసీమ; 8.00 విశ్వవిద్యాలయాలకు (వి. రిలే); 8.30 ధి. రిలే; 8.46 చిత్రసీమ; 9.00 ఆం. వా; 9.15 ఉ. వా; 9.30 జానపద గేయాలు; 9.40 ప్రకటించబడును; 10.30 ఆం. వా; 10.35 హిం. వా; 10.40 జన గణ మన - సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై)

సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు శనివారములు మాత్రం

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6.00 హై. ఎ. వలె; 7.30 లలిత సంగీతం; 7.45 సమాప్తి;

62.50 మీ (4800 కిలోసై)

8.00 హై. ఎ వలె; 8.30 వీణ; 9.30 సమాప్తి.

మధ్యాహ్నము: 11.45 హై ఎ. వలె; 12.05 ప్రసార సమాప్తి.

12.30 హై. ఎ. వలె; 1.00 వీణ; 1.30 హై. ఎ. వలె, 2.10 గానము; 2.20 హై. ఎ. వలె; 2.00 సమాప్తి.

62.50 మీ. (4800 కిలోసై.)

సాయంత్రం: 6.30 హై.ఎ. వలె; 7.00 తె. వా; 7.15 హై.ఎ. వలె; 7.15 వార్తలు, 7.20 విరామసంగీత ; 7.30 హై. ఎ. వలె; 10.40 వాతావరణ. మానవ-జన సమాప్తి.

మద్రాసు - (బి)

211.1 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 6.40 ఆం.వా; 6.45 మ. ఎ. వలె, 7.00 తె. వా; 7.15 భజనకం (తమిళం); 7.30 మ ఎ. వలె; 8.00 ఆం. వా; 8.10 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలోసై)

మధ్యాహ్నం: 11.35 ప్రాంతీయ తెలుగు న్యూస్; 1.00 ఆంగ్లం 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

(5.30నుండి6.40వరకు 60.98 మీ.పై మాత్రమే)

సాయంత్రం. 5.30 ఆంగ్లము; 6.00 ఆం. వా. 6.10 ప్రాంతీయ తెలుగు; 6.20 వాతావరణ మానవ-స్థానిక ప్రకటనలు, 7.00 తె. వా; 7.15 చిత్ర గానం; 7.30 సితార్; 8.00 ఆంగ్లం; 9.15 వాద్య సంగీతం; 8.30 ధ్రు. రిలే; 8.45 వాద్యసంగీతం; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 వరాల సంగీతం; 9.30 ఆంధ్రదేశపు జానపద గీతాలు; 9.45 తేలికపాటి శాస్త్రీయ గీతాలు, 10.00 భక్తిరంజని; 10.30 ఆం. వా. 10.35 జన గణ మన ప్రసార సమాప్తి.

కంకిపాడు నియోజకవర్గంలో వాతావరణాన్ని కలుషితం చేస్తున్న మార్క్సిస్టులచర్యలు

కాంగ్రెసు అభ్యర్థి ఓటమికై అన్నిశక్తులను సమీకరించడంలో ప్రతిబంధకాలు కల్పించవద్దని కానూరు సర్పంచ్ విజ్ఞప్తి

కానూరు, జనవరి 28.

కంకిపాడు నియోజకవర్గంలో మార్క్సిస్టుల చర్యలు కలుషితవాతావరణాన్ని సృష్టించేసాగాయి, కాంగ్రెసు అభ్యర్థి ఓటమికి అన్నిశక్తులను కూడగట్టడానికి అవరోధం కల్పించేసినా వున్నవని విమర్శిస్తూ కానూరు సర్పంచ్ శ్రీ దేశభక్తుని వెంకటేశ్వరరావు ఈ దిగువ ప్రకటన చేశారు.

23-1-67 తేదీ జనశక్తిలో విజయవాడ తాలూకా (మార్క్సిస్టు) కమ్యూనిస్టు కమిటీ పేర ఒక ప్రకటన వెలువడింది. ఆ ప్రకటన పూర్తిగా తప్పుల తడక.కనుక యథార్థ విషయం ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఏర్పడి ఈక్రింది ప్రకటన చేస్తున్నాను.

"జనవరి 26 వ తేదీన ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ కె. వి. యస్ యస్. ప్రసాదరావు,అనుచుమిల్లి సత్యనారాయణ తదితరులు మా గ్రామం వచ్చారు. వారు మా యింటి ముందుగా వైకి వెళ్ళి శ్రీ తాతినేని వెంకటేశ్వరరావు ఇంటివద్ద గంట పైగా కూర్చున్నారు. ఆ సమయంలో మా యింటి ముందు 40, 50 మంది కూర్చునివున్నారు. కాని వారు మమ్మల్ని పలకరించకుండానే వెళ్ళినారు. తదుపరి నేను బైటకు వెళ్లుచుండగా వారు వచ్చి నన్ను పిలకరించి ఓట్ల విషయం ప్రస్తావించారు అలాగే పని చేద్దాం కాని కంకిపాడు - నందిగామ నామినేషన్ల ఉపసంహరణ సందర్భంలో పైల వరం కూడా మార్క్సిస్టు అభ్యర్థుని ఉపసంహరింప చేస్తామని మధ్యవర్తులు మాట యిచ్చినారు కాని మీరు ఆ పని పూర్తిచేయించడం మంచిదని ప్రసాదరావుగారి నేను కోరాను. దానిపై ప్రసాదరావుగారు ఆనంత నాకు తెలుసు మధ్య వర్తుల దగ్గరకు వెళ్ళవలసిన పని నాకేమీలేదు." అని జవాబిచ్చారు అలాగే పనిచేద్దాంకాని ఆ పని పూర్తిచేయడం మంచిదని చెప్పుచుండగానూ గ్రామస్థులుమామధ్యకోటేశ్వరరావు అనవసరంగా కల్పించుకొనినూకుసంబంధం లేదు.మేమువెళ్ళవలసినఅవసరం లేదం"టూ నానా దుర్భాషలాడినారు. ఆ సందర్భంలో మాదు వెంకటేశ్వరరావు తండ్రి కలుగజేసుకొని తన కుమారుని 'అదేంపనిరా పెద్ద మనిషిని ఆ విధముగా మాట్లాడుతావు' అని మందలిస్తూ కొంచదూరం తీసుకువెళ్ళారు. ఇంతలో తాతినేని వెంకటేశ్వరరావుకుమార్తు. శ్రీ మామ వెంకటేశ్వరరావు తండ్రి కోటయ్యను చెప్పు తీసుకొని కొట్టినాడు దానితో గలభా ప్రారంభమైంది. నేను వెంటనే జోక్యంచేసుకొని అందరినీ సర్ది వేశాను. జరిగింది.

బాధ్యత కల్గిన తాలూకా పార్టీ ముఖ్యులుండి ఆ కమిటీ తరపున ఈ ఎదమైన ప్రకటన చేయటంలో అంతర్యమేమిటో అర్థము కావుండా ఉంది. వీరు కాంగ్రెసు ప్రభుత్వమునకు కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకముగా కమ్యూనిస్టుపార్టీ బలంగా ఉన్న కానూరు గ్రామములోని కార్యకర్తలను కదలించి పనిచేయించవలసిన తరుణములో ఈ విధమైన బాధ్యతా రహితమైన ప్రకటనలు చేయడం ఇండిపెండెంటు అభ్యర్థి విజయానికి కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను కదలించడానికి దోహదం చేసేదిగా లేదని ఈ విధమైన కలుషిత వాతావరణాన్ని సృష్టించవద్దని విజ్ఞప్తి చేస్తూన్నాను."

పంజాబ్‌లో న్యాయశాస్త్ర విద్యార్థులచే పరీక్షల బహిష్కరణ

విద్యార్థులపై లాఠీచార్జి

చండీఘర్ జనవరి 26

పంజాబ్‌లో విశ్వవిద్యాలయంలోని 700 మంది న్యాయశాస్త్ర విద్యార్థులు నేడక్కడ ఇంటర్నల్ ఎస్సెస్ మెంట్ పరీక్షలను బహిష్కరించి నిరసన తెలిపారు.

ఈసందర్భంగా విద్యార్థులు క్లాసుగదులు తలుపులను మూసివేసి, బల్లలను ధ్వంసం చేశారని అధికారులు ఆరోపిస్తున్నారు

పరీక్షలు ఈ రోజు ప్రారంభం కావలసి వుంది.

చండీఘర్ శ్రీమతి యువజనకాంగ్రెస్ నిర్వాహకులు లా మాడెల్ శ్రీబల్బీర్‌సింగ్ ఒక పత్రికా ప్రకటన చేస్తూ పోలీసులు విద్యార్థులపై లాఠీచార్జి జరిపారని, 10 మందికి పైగా విద్యార్థులు గాయపడ్డారని తెల్పారు.

పోలీసులు విద్యార్థులపై లాఠీచార్జి చేయవద్దని చండీఘర్ మేజిస్ట్రేట్ అన్నారు.

విద్యార్థులు పరీక్షలు బహిష్కరించి పికెటింగ్ చేయడంతో పరిస్థితి విషమించింది. విద్యార్థులు క్లాసు గదులపై దాడిచేసి సామాగ్రిని ధ్వంసం చేశారని ఆరోపించారు.

విద్యార్థులు రాళ్ళు విసిరి అల్లరిచేసి పోలీసులను గాయపరిచారని అధికారులు అన్నారు.

మిగతా త్రోయిలాన్ వచ్చిన విద్యార్థులు పోలీసులు వెనక్కు నెట్టారని అధికారులు అన్నారు.

విద్యార్థుల ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, విద్యార్థులు ఇంటర్నల్ ఎసెస్‌మెంటు బహిష్కరించి హాజరుకావాలని, హామీలుగా చేయబడింది క్లాసులకు హాజరుకావాలని అన్నారు.

పాత్రికేయుల రెండవ వేతనాల బోర్డు సిఫార్సులు

వెంటనే ప్రకటించాలని కృష్ణాజిల్లా సంఘ విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 27

పాత్రికేయుల వేతనాల బోర్డు సిఫారసులను వెంటనే ప్రకటించాలనీ, ఈవిషయంలో పత్రికల యజమానులు చేస్తూన్న జాప్యాన్ని ప్రభుత్వం సాగనీయరాదనీ నిన్న ఇక్కడ జరిగిన కృష్ణాజిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

స్థానికహనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన ఈ సమావేశానికి సంఘాధ్యక్షులు శ్రీ పరకాల పట్టాభిరామారావు అధ్యక్షత వహించారు. సమావేశానికి అన్నిదినపత్రికల నుండి పాత్రికేయులు విలేకరులు హాజరయ్యారు. ప్రత్యేకాహ్వానంపై రాష్ట్రసంఘాధ్యక్షులు శ్రీ సి. సోమయాజులు సమావేశానికి హాజరయ్యారు. కార్యదర్శి శ్రీ వి. కె. ఎమ్. తిలక్ స్వాగతం చెప్పారు.

వేతనాల సిఫారసులపై తుదినిర్ణయం చేసే సమయంలో తమ ప్రతినిధిని వేతనాలబోర్డు నుండి ఉపసంహరించడంద్వారా సిఫారసులు ఆమోదింపబడే అవకాశంలేకుండా పత్రికాయజమానులు చేసినందుకు సమావేశం వారు గర్హించారు. ఈసిఫారసులు ప్రకటించడానికి వీలులేకుండా జాప్యం చేయాలనే దురుద్దేశ్యంతోనే పత్రికల యజమానులు ఈ విధంగా చేశారనీ, అందుచేత ప్రభుత్వం వేతనాలబోర్డు సిఫారసులు వెంటనే ప్రకటించబడే టట్లు చేయాలనీ సాధ్యమైనంత త్వరలో వీటిని అమలు జేయాలనీ సమావేశంవారు కోరారు.

పత్రికా యజమానులు అవలంబించిన ఈ వ్యతిరేక నైజానికి నిరసనగా దేశవ్యాపితంగా పాత్రికేయులందరూ ఒక రోజు నిరసన సమ్మెచేయాలన్న రాష్ట్ర సంఘ ప్రతిపాదనను సమావేశంవారు బలపరుస్తూ, ఈ విషయమై జాతీయ సమితి వారు తేదీలు నిర్ణయించి ప్రత్యక్ష చర్యకు పిలుపు యివ్వగానే అందులో పాల్గొనడానికి తమ సంసిద్ధతను నెలిబుచ్చారు.

రాష్ట్ర వ్యాపిత నిరసన ప్రదర్శనకు సన్నాహం

దేశవ్యాపిత ప్రత్యక్ష కార్యాచరణకు ముందుగా రాష్ట్ర స్థాయిలో ఒక రోజున నిరసన ప్రదర్శనలు జరపాలని అందుకు రాష్ట్ర కార్యవర్గంవారు ఒక తేదీని నిర్ణయించి పిలుపు యివ్వాలని కూడా సమావేశం వారు తీర్మానించారు. నాన్‌వర్కింగ్ జర్నలిస్టులుకూడా ఈ ప్రదర్శనలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఇందుపై జరిగిన చర్చలో శ్రీ జి. మహదేవన్, శ్రీ వి. రాజశేఖరన్, (ఎక్స్‌ప్రెస్) శ్రీ రెంటాల గోపాలకృష్ణ, శ్రీ సి. పుల్లయ్య (ఆంధ్రప్రభ) శ్రీ పి. కృష్ణమూర్తి. (వీరాజీ) (ఆంధ్రపత్రిక) శ్రీ ఎ. ఆర్. టొమ్మాలెడ్డి (జనశక్తి) శ్రీ వి. రామన్న (విశాలాంధ్ర) శ్రీ ఎ. వి. శ్రీనివాసన్ (పి. టి. ఐ) శ్రీ ఉపేంద్ర (ఆంధ్రజ్యోతి) తదితరులు పాల్గొన్నారు.

వేతనాల బోర్డు సిఫారసుల సమస్యపై ఫిబ్రవరి 5 వ తేదీన విజయవాడలో వర్కింగ్ జర్నలిస్టుల నాన్ వర్కింగ్ జర్నలిస్టుల విస్తృత సమావేశాన్ని జరిపి నిరసన ప్రదర్శనలు తగు సన్నాహాలను చేయాలని తీర్మానించారు.

రాష్ట్ర సంఘాధ్యక్షుని వివరణ

రాష్ట్ర సంఘాధ్యక్షులు శ్రీ సి. సోమయాజులు, ఇటీవల జరిగిన తాతీము, రాష్ట్ర సంఘ సమావేశాల విశేషాలు తెలియజేస్తూ వేతనాల బోర్డు దురాయిదా సిఫారసులను పాత్రికేయులు తరపున చేసిన సూచనలను వివరించారు. పత్రికా కేంద్రంగా విజయవాడకు గల విశిష్ట స్థానం దృష్ట్యా రాజధాని కాకపోయి నప్పటికీ వేతనాలు, యితర అలవెన్సుల నిర్ణయంలో ప్రథమశ్రేణి నగరంగా పరిగణించాలన్న సూచనను జాతీయ సమితి వారు వేతనాల బోర్డుకు సమర్పించడం జరిగిందన్నారు. స్థానిక విలేకరుల వేతనాలు హోదా విషయమైనా సముచిత సూచనలు చేయబడినవని తెలిపారు.

ప్రెస్ కౌన్సిల్‌ను నిర్మాణం చేసే విషయంలో ప్రభుత్వం, నిజమైన పాత్రికేయుల ప్రతినిధులకు స్థానం యివ్వకుండా, అధికారులు వారిదోసు, యజమానులపక్షం వహించే వారితోను నింపినందుకు సమావేశంవారు తీవ్ర నిరసన తెలియజేశారు. ప్రభుత్వ అనుచిత వైఖరికి నిరసనగా అఖిల భారత పాత్రికేయుల సంఘ ప్రతినిధులు ప్రెస్ కౌన్సిల్ నుండి రాజీనామాలు యిచ్చి సంఘపు తమ హర్షం తెలిపారు.

ప్రెస్ కౌన్సిల్ నిర్మాణ తతంగం

అదే సమయంలో సమావేశ ప్రదేశానికి వచ్చిన ప్రెస్ కౌన్సిల్‌సభ్యులు, ఆంధ్రజ్యోతి సంపాదకులు అయిన శ్రీ వార్త వెంకటేశ్వరరావు ఎం.పి, సభ్యుల కోరికపై ప్రెస్‌కౌన్సిల్ నిర్మాణం గురించి ప్రెస్ కౌన్సిలతో సమావేశ విశేషాలగురించి తమ అభిప్రాయాలను చెప్పారు. పాత్రికేయుల ప్రతినిధులు తమ సమస్యలను రాజీనామా యిచ్చి బయట సమావేశంలో పాల్గొని నిర్మాణ లోపాలను ఎత్తిచూపి ఆ సంస్థ నిష్ప్రయోజనమని అనుచుంటే అట్లయితే రాజీనామా యిస్తే దానంతటే పని అన్నారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం యిస్తూ ప్రభుత్వ సెలెక్ట్ కమిటీవారు ప్రెస్ కౌన్సిల్‌లో తాము సూచించబోతున్న సభ్యుల పూర్తి జాబితాను ముందుగానే వెల్లడించకుండా ఉంచిన మాట నిజమేనని అంగీకరించారు.

సభ్యుల జాబితా తెలిసిన తరువాతగాని, వారి తరపున ఏమిటో బైటపడని విషయం,

మద్రాసు - పూనాల మధ్య పోటీ

ఇంటర్ - యూనివర్శిటీ టెన్నిస్ ఫైనల్‌లో

మద్రాసు, జనవరి 27

దక్షిణ మండల అంతర్ - విశ్వవిద్యాలయ(పుయిసుల) టెన్నిస్ పోటీ ఫైనల్స్‌లో మద్రాస్, పూనా టీముల మధ్య పోటీ జరగనున్నది. ఈ ఫైనల్ పోటీ రేపు ఇక్కడ జరుగుతుంది.

నేడు జరిగిన సెమీఫైనల్ పోటీలో మద్రాసు టీము 3.0 స్కోరుతో ఉస్మానియాను, పూనా టీము 3.0 స్కోరుతో మధురైలను ఓడించాయి.

నిన్న జరిగిన రెండు సింగిల్స్ పోటీలలో మద్రాస్, ఉస్మానియాను వోడించింది మెరిటి డబుల్స్ సెట్‌ను కూడా మద్రాస్ గెలుచుకున్నది. నేడు మద్రాస్ ఆటగాండ్రు శ్రీయుతులు భూపతి, లక్ష్మన్‌లు రెండవ సెట్‌ను గెలుచుకొని ఉస్మానియాపై విజయాన్ని సాధించారు.

పోటీ వివరాలు

మద్రాసు.ఉస్మానియా : 3.0 - భూపతి 6.0, 6.3 స్కోరుతో శ్రీనివాసరావును, ఆనంద్ అమృతరాజ్ 12.10, 9.7తో ఎస్. ఎన్. మిశ్రాను, భూపతి, లక్ష్మన్‌లు 6.4, 6.2 తో మిశ్రా, శ్రీనివాసరావులను ఓడించారు.

పూనా-మధురై : 3.0 ఎ. రమణే 6.1, 6.0 స్కోరుతో సుబ్రహ్మణ్యంను, మీనన్ 6.2, 6.2 తో వేణుగోపాల్‌ను, మీనన్, రమణేలు 6.1, 6.2 తో విశ్వనాథన్, సుందర్ రాజన్‌లను ఓడించారు.

అంతర్ కళాశాలల పోటీల వివరాలు

భీమవరం, జనవరి 27

ఆంధ్ర విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల 'సి' జోన్ పోటీల మరికొన్ని వివరాలు:

కాళ్ళు : లయోలా కాలేజి విజయవాడ, హిందూకాలేజి మచిలీపట్నంను ఓడించింది.

బాడ్మింటన్ — సి.ఆర్.ఆర్. కాలేజి: ఏలూరు. నరసాపూర్‌ను ఓడించింది.

టేబుల్ టెన్నిస్ — లయోలా కాలేజి: విజయవాడ, సి. ఆర్. ఆర్, కాలేజి ఏలూరును ఓడించింది.

క్రికెట్— లయోలా కాలేజి: హిందూ కాలేజి, మచిలీపట్నంను ఓడించింది.

పోలార్ స్టార్ విజయం

విశాఖపట్నం, జనవరి 27

నిన్న ఇక్కడ పోలీసు గ్రౌండ్స్‌లో జరిగిన జిల్లా స్పోర్ట్సు కౌన్సిల్ జోనల్ పోటీల వివరాలు.

ఫుట్‌బాల్: పోలార్ స్టార్ కిడ్స్ తో ఆల్ స్పోర్టింగ్ యూనియన్ (విజయనగరం)ను ఓడించింది.

హాకీ: రేవులిక్ క్లబ్ 2.0 తో, ట్రెండ్సెట్ యూనియన్ (విజయనగరం)ను ఓడించింది.

బాస్కెట్‌బాల్: ఆంధ్రా విశ్వవిద్యాలయ కళాశాలను 34-32 స్కోరుతో అనకాపల్లి అనకాపల్లిని ఓడించింది.

A JOURNEY THROUGH SOVIET UNION
Subscription Campaign

COMPETITION 1967

Anyone collecting ten or more subscriptions will receive a gift of a Diary for 1967 along with a ball point pen through the authorised agent to whom subscription orders have been forwarded by the collector.

For particulars contact one of the authorised agents.

GIFT

12 - sheet multi-coloured calendar 1967. 2 Year and 3 Year subscribers will receive, in addition, calendar for 1968 and 1968, 1969 respectively. Calendars limited. subscribe early to avoid disappointment.

ADMARK

	Subscription	
SOVIET UNION ILLUSTRATED MONTHLY	1 year	Rs. 6.75
	2 year	Rs. 10.00
	3 year	Rs. 13.50
	Single Copy	Rs. 0.75
SOVIET WOMAN MONTHLY MAGAZINE	1 year	Rs. 4.25
	2 year	Rs. 6.00
	3 year	Rs. 8.50
	Single Copy	Rs. 0.50
Moscow NEWS WEEKLY NEWS MAGAZINE	1 year	Rs. 4.50
	2 year	Rs. 7.00
	3 year	Rs. 9.00
	Single Copy	Rs. 0.10
Culture and LIFE CULTURAL MONTHLY	1 year	Rs. 6.00
	2 year	Rs. 9.00
	3 year	Rs. 12.00
	Single Copy	Rs. 0.60
soviet film SCREEN MONTHLY	1 year	Rs. 7.00
	2 year	Rs. 11.00
	3 year	Rs. 14.00
	Single Copy	Rs. 0.75
INTERNATIONAL AFFAIRS FOREIGN AFFAIRS MONTHLY	1 year	Rs. 6.75
	2 year	Rs. 10.00
	3 year	Rs. 13.50
	Single Copy	Rs. 0.75
Sports IN THE USSR SPORTS MONTHLY	1 year	Rs. 4.00
	2 year	Rs. 6.00
	3 year	Rs. 8.00
	Single Copy	Rs. 0.25
New TIMES POLITICAL WEEKLY	1 year	Rs. 6.00
	2 year	Rs. 9.00
	3 year	Rs. 12.00
	Single Copy	Rs. 0.20
SOVIET LITERATURE LITERARY MONTHLY	1 year	Rs. 6.00
	2 year	Rs. 9.00
	3 year	Rs. 12.00
	Single Copy	Rs. 0.60

Authorised Agents:

Visalaandhra Publishing House
ELURU ROAD CENTRE : : VIJAYAWADA - 2

Visalaandhra Book House
SULTAN BAZAR : : HYDERABAD

కాకు ప్రమాదంలో మంత్రి సంజీవయ్యకు గాయాలు

హైదరాబాద్, జనవరి 27

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేటి సాయంత్రం హైదరాబాద్‌నుండి తెనాలిపోతూ కాకు ప్రమాదానికి గురయ్యారు. హైదరాబాద్‌కు 30 మైళ్ళ దూరంలోని చోటుల్లిదవ ఈ ప్రమాదం జరిగింది.

మంత్రి శ్రీ సంజీవయ్యతోపాటు, కారు డ్రైవరు, కారులోఉన్న మరో ఇద్దరుకూడా గాయపడ్డారు. వీరి నందరినీ వెస్సాంటనే హైదరాబాద్‌కు తీసికొనిపోయి గాంధీ మెడికల్ ఆస్పత్రిలో చేర్చారు.

సంజీవయ్యకు పీపు భాగాన దెబ్బ తగిలినట్లు ఆస్పత్రి అధికారులు తెల్పారు. ఆస్పత్రిలో ఆయన రెండు రోజులపాటు విశ్రాంతి తీసుకొంటారని అధికారుల ద్వారా తెలియవచ్చింది.

జెక్ ప్రతినిధివర్గం భారీ విద్యుత్ ఫ్యాక్టరీ సందర్శన

రామచంద్రపురంలో

హైదరాబాద్, జనవరి 27

విశాల రాష్ట్రాలలో జెకోస్లావేకియా సహకారంతో నిర్మింపబడుతున్న పరిశ్రమలను సందర్శిస్తున్న జెక్ ప్రతినిధివర్గం నిన్న రామచంద్రపురం వద్దనున్న భారత్ భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని సందర్శించారు. ఈ ప్రతినిధివర్గానికి డిప్యూటీ ప్రధానిమంత్రి, భారీపరిశ్రమల మంత్రిఅయిన జె. క్రిడికే నాయకత్వం వహించారు

హరిద్వార్, హైదరాబాద్, తిరువూర్‌లలోని భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీల ఉత్పత్తిద్వారాపరిపక్వతకాలంలోనూ, లోని థర్మల్ విద్యుత్ కేంద్రాలను పరికరాలను సరఫరా చేయవచ్చునని భారత్ భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ చైర్మన్, తమపరిపత్రికలవారితో అన్నారు. రెండు పంచవర్ష ప్రణాళికా కాలంలో విద్యుత్ అభివృద్ధి కార్యక్రమాలను భారీ విద్యుదుత్పత్తి కర్మాగారాలను విస్తృత పరచవలన్నారు.

ఎన్నూర్ విద్యుత్ కేంద్రానికి జనరేటర్లు సరఫరాచేస్తూన్నామనీ, 33, 66; 110 మెగావాట్ల జనరేటర్లను సరఫరా చేయగలమనీ ఆయన అన్నారు.

కొత్త పత్రికలు

ఆంధ్ర పత్రిక

ఆంధ్ర పత్రిక ఆదివారం సంచికలో ఈ క్రింది వివరాలు ప్రచురించారు.

ఆంధ్ర పత్రిక ఆదివారం సంచికలో ఈ క్రింది వివరాలు ప్రచురించారు.

ఆంధ్ర పత్రిక ఆదివారం సంచికలో ఈ క్రింది వివరాలు ప్రచురించారు.

ఆంధ్ర పత్రిక

ఆంధ్ర పత్రిక ఆదివారం సంచికలో ఈ క్రింది వివరాలు ప్రచురించారు.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కొత్తగడ్డ రామగోపాలరావు. ప్రధాన సంపాదకులు: పేరిశెట్టి అప్పారావు. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-1.